ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

WEDNUSDAY 25TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 324 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 25 పిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 324 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పదేళ్లుగా ఒకే వ్యక్తి పాల పంపిణీ

- 16న 110 కుటుంబాలకు పాల సరఫరా
- పాల కల్తీపై విచారణ సాగుతోంది
- ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్

అమరావతి,ఫిబ్రవరి24: రాజమహేంద్రవరంలో కల్లోలం సృష్టించిన కిడ్నీ వ్యాధులు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పటివరకు 16 మంది బాధితులను అధికారులు గుర్తించగా.. వారిలో ఐదుగురుబి మృతి చెందారు. ఈ వ్యవహారంపై ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ మీడియా సమావేశం

➤ 2వ పేజిలో..

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

- ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా
- తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'
- 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్,ఫిబ్రవరి24అక్షరం న్యూస్) తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ - ప్యూర్ - రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు

➤ మిగతా 2వ పేజిలో..

# 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం



- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు
- అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి
- పకడ్బందీగా పరీక్షల నిర్వహణ
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్
- భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు
- పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్,ఫిబ్రవరి24అక్షరం న్యూస్) రాష్ట్రంలో జరుగ నున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి

➤ మిగతా 2వ పేజిలో..

# 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

- బస్ టిక్కెట్ పొందే సౌకర్యం
- ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,పిబ్రవరి 24అక్షరం న్యూస్) టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ , తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను

➤ మిగతా 2వ పేజిలో..

## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు



- సాగునీరు అందించిన పాపాన పోలేదు
- నత్తనడకన వరంగల్ సూపర స్పెషాలిటీ నిర్మాణం
- వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు

➤ 2వ పేజిలో..

## నైపుణ్యాభివృద్ధి..అభివృద్ధి వ్యూహం

- అడ్వాన్స్ స్కిల్ సెంటర్లుగా ప్రభుత్వ ఐటీఐలు
- పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళిక
- కార్మిక శాఖా మంత్రి డా. జీ వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్,ఫిబ్రవరి24అక్షరం న్యూస్) తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి ఒక శాఖ మాత్రమే కాదు అభివృద్ధి వ్యూహంగా మారిందన్నారు కార్మిక శాఖా మంత్రి డా. జీ వివేక్ వెంకటస్వామి. గత కొన్ని సంవత్సరాలుగా ఐటీఐలు మరియు శిక్షణా మౌలిక వసతులను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ స్కిల్ సెంటర్లు గా మారుస్తున్నామని చెప్పారు. ఆధునిక యంత్రాలు,

➤ మిగతా 2వ పేజిలో..

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు..



- అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోడీ
- మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్

భోపాల్,ఫిబ్రవరి24అక్షరం న్యూస్) భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్దాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా

➤ మిగతా 2వ పేజిలో..



# విప్లవ పోరాటానికి ముగింపు

- దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతల లొంగుబాటు
- మావోయిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం పతనం
- రాష్ట్ర ప్రభుత్వ పునరావాస చర్యలతో లొంగుబాట్లు
- పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది
- వారు కూడా జనజీవన స్రవంతిలో కలవాలి: డీజీపీ
- డీజీపీ సమక్షంలో లొంగిపోయిన తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, బడే చొక్కారావు, నూనె నర్సింహారెడ్డి
- అనారోగ్యంతోనే రహస్య జీవితం వదిలాం.. ప్రజా సమస్యలపై ఇకపైనా పోరాటాలు చేస్తాం: దేవ్‌జీ
- నేపాల్‌లో గణపతి.. అదుపులోకి తీసుకున్న పోలీసులు?

హైదరాబాద్, ఫిబ్రవరి 24అక్షరం న్యూస్) తెలంగాణలో రూపుదిద్దుకున్న మావోయిస్టు విప్లవ పోరాటం ఇక్కడే ముగుస్తోందని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పునరావాస చర్యలను గమనించి మావోయిస్టులు లొంగిపోతున్నారని తెలిపారు. మంగళవారం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ సమక్షంలో దేవ్‌జీతోపాటు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న లొంగిపోయారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నలుగురు అగ్రనేతలు లొంగిపోవడం ద్వారా మావోయిస్టు పార్టీ అత్యున్నత సంస్థాగత నిర్మాణం పతనమైందన్నారు. ముఖ్య

➤ మిగతా 2వ పేజిలో..

# 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

➢ మొదటి పేజీ తరువాయి

సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గా÷-జడెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమ్జర్గ÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖ్యూ.ఖ్యూ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు..

➢ మొదటి పేజీ తరువాయి

కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

## పదేళ్లుగా ఒకే వ్యక్తి పాల పంపిణీ

➢ మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. బాధితులు ఆ వ్యక్తి నుంచి పదేళ్లుగా పాలు పోయించుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల పాల రుచిలో తేడా వచ్చిందని, వాంతులు కావడంతో అస్వస్థతకు గురై వివిధ ఆస్పత్రుల్లో చేరినట్లు చెప్పారు. బాధితులు ఒకే ప్రాంతం నుంచి రావడంతో వైద్యులకు అనుమానం వచ్చింది. పాలు తాగడం వల్లే ఇలా జరిగిందని వారు అధికారులకు చెప్పారు. ఈ నెల 16న ఆ వ్యక్తి 110 కుటుంబాలకు పాలు పోశారు. 315 మంది నుంచి రక్త నమూనాలు సేకరించాం. కొన్ని పరీక్షలు చేయించాం. నివేదికలు రావాల్సి ఉందన్నారు. పోలీసు ఫోరెన్సిక్ బృందం కూడా నమూనాలు సేకరించింది. కూలెంట్ లీకేజీనే ప్రస్తుత పరిస్థితికి కారణమని ప్రాథమికంగా అంచనాకు వచ్చాం. బాధితుల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. వారు కోలుకునేందుకు మెరుగైన ఔషధాలు ఇస్తున్నాం. ఆయా ప్రాంతాల్లో మరో నెలపాటు పరిస్థితులు పర్యవేక్షిస్తాం. పాల కల్తీ ఎలా జరిగిందనేది విచారణలో తేలుతుంది. కూలెంట్ ఉన్నచోటే ఏదైనా జరిగిందా? అని మాకు అనుమానం ఉందని వీరపాండియన్ వివరించారు. రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటనలో విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న ఆరేళ్ల బాలుడు మృతి.. దీంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మరో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

➢ మొదటి పేజీ తరువాయి

సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ పోరాటానికి ముగింపు

➢ మొదటి పేజీ తరువాయి

అభ్యర్థన మేరకు లొంగిపోతున్న మావోయిస్టుల పునరావాసానికి కట్టుబడి ఉంటామని, వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డువేసి కాపాడుతామని ప్రకటించారు. గతేడాది నుంచి నేటి వరకు నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, 26 మంది జిల్లా కమిటీల సభ్యులు, 85 మంది ఏరియా కమిటీ సభ్యులతోపాటు 460 మంది మావోయిస్టు పార్టీ కార్యకర్తలు కలిపి మొత్తం 591 మంది లొంగిపోయారని వెల్లడించారు. లొంగుబాటే కాకుండా తెలంగాణ ఎస్ఐబీ తీసుకున్న చర్యల వల్ల వీరు ఆయుధాలు కూడా అప్పగించారని, మొత్తం 142 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మావోయిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం కుప్పకూలే దిశగా సాగుతుందన్న విషయాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.

## కేంద్ర కమిటీలో మరో ముగ్గురే..

మావోయిస్టులకు మద్దతిచ్చే వర్గాలు క్షీణించడం, క్యాడర్ల కదలికలపై పరిమితులు పెరగ డం, నిరంతర కూంబింగ్ చర్యలు, సిద్ధాంతపరమైన అసంతృప్తి నేపథ్యంలో.. మిగిలిన వారిలోనూ తీవ్రమైన అంతర్మథనం జరుగుతోందని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. ఇంకా కేంద్ర కమిటీలో ముగ్గురు సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు, మిసిర్ బెస్రా, నరహరి ఉన్నారని, వీరిలో లక్ష్మణరావు అడవుల్లో లేరని, ఆయన వృద్ధాప్య సమస్యలతో ఎక్కడో చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం ఉందని తెలిపారు. లక్ష్మణరావు, ఆయన భార్య జోడేబాయి కూడా ముందుకొచ్చి లొంగిపోతే వారికి మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది వివిధ క్యాడర్లలో పలు రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని, వారంతా కూడా త్వరగా వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. అగ్రనేతల లొంగుబాటు విషయంలో చొరవ చూపి మానవతా దృక్పథంతో చర్యలు తీసుకున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) ఐజీ సుమతి, ఆమె సిబ్బందిని డీజీపీ అభినందించారు. ఇదిలా ఉండగా.. త్వరలో మావోయిస్టు పార్టీలోని వివిధ క్యాడర్లకు చెందిన 50 మందికి పైగా ఆయుధాలతో లొంగిపోనున్నట్లు సమాచారం.

## 44 ఏళ్లు అడవిలోనే.. చంద్రబాబుపై దాడి కేసులో కీలకం..

మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్ ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ అప్రకటిత కార్యదర్శిగా కొనసాగుతూ.. సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇన్‌చార్జ్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్న కరీంనగర్ జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి లొంగుబాటు మావోయిస్టు ఉద్యమానికి పెద్ద షాక్‌గా ప్రజా సంఘాలు పేర్కొంటున్నాయి. 44 ఏళ్లు మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో కొనసాగిన తిరుపతి.. మిలిటరీ వ్యూహకర్త మాత్రమే కాకుండా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా పనిచేశారు. అలిపిరిలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై జరిగిన క్లెమోర్ మైన్స్ దాడిలో దేవ్‌జీ కీలకపాత్ర పోషించారు. దంతేవాడలో 2010లో జరిగిన 74 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల హత్యలోనూ దేవ్‌జీ పాత్ర ఉందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఇక మావోయిస్టు పార్టీలో 46 ఏళ్ల నుంచి వివిధ స్థాయిల్లో పనిచేసిన కరీంనగర్ జిల్లా వాసి మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడే కాకుండా.. పార్టీ తీసుకునే రాజకీయ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. పీపుల్స్ వార్ ద్వారా పార్టీలోకి వచ్చిన తర్వాత చర్చల సమయంలోనూ రాజిరెడ్డి కీలక పాత్ర వహించారు. ఒకటి రెండుసార్లు అరెస్టయినప్పటికీ బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత మళ్లీ అడవుల్లోకి వెళ్లి ఉద్యమంలో కొనసాగారు. పీపుల్స్‌వార్‌లో 2001లో ఏర్పాటు చేసిన సౌత్‌వట?స్ట రీజినల్ బ్యూరో ఇన్‌చార్జ్ గా ఆయన పనిచేశారు. 2004లో పీపుల్స్‌వార్, ఎంసీసీఐ విలీనమై సీపీఐ మావోయిస్టు పార్టీగా ఏర్పడ్డాక పొలిట్ బ్యూరో సభ్యుడయ్యారు.

## ఎస్ఐబీకి అభినందనల వెల్లువ..

నాటి పీపుల్స్‌వార్ పార్టీ నేతలను, కార్యక ర్తలను ట్రాకింగ్ చేసి ఆపరేషన్‌లో ఉన్న గ్రేహౌండ్స్ బలగాలకు దిక్సూచిగా పనిచేయడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎ?సఐబీ) అటు పీపుల్స్‌వార్, తర్వాత మావోయిస్టుల కదలికలను గుర్తించడంలో కీలకపాత్ర పోషించింది. మావోయిస్టు పార్టీని ముగింపు దశకు తీసుకురావడంలో ఎస్ఐబీ పాత్రను కేంద్ర ఉన్నతాధికారులు ప్రశంసించారు. ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులపై కేంద్రం ఉక్కుపాదం మోపగా, పునరావాస ప్యాకేజీ, ప్రాణాలను కాపాడుతామని భరోసా ఇస్తూ ఎస్ఐబీ పావులు కదపడంతో ఇతర రాష్ట్రాలకు చెందిన మావోయిస్టులు సైతం ఇక్కడికి వచ్చి లొంగిపోయారు. ఎస్ఐబీ ఏర్పడినప్పటి నుంచి వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా 5,865 మంది మావోయిస్టులు లొంగిపోగా, 14,078 మావోయిస్టులను అరెస్టు చేశారు. 1289 మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో మరణించారు. 1057 ఎన్‌కౌంటర్ ఘటనలు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 23 మంది కేంద్ర కమిటీ సభ్యులను ట్రాకింగ్ చేస్తూ రంగంలో దిగిన తెలంగాణ ఎస్ఐబీ బృందం తీసుకున్న చర్యల వల్ల ఏడుగురు కేంద్ర కమిటీ సభ్యులు అరెస్టయ్యారు. మరో ఏడుగురు లొంగిపోయారు. పార్టీ సారథి బస్వరాజ్‌తోపాటు 9మంది కేంద్ర కమిటీ సభ్యులు ఎన్‌కౌంటర్లలో మరణించారు.

## రూ.90 లక్షల రివార్డు..

లొంగిపోయిన నలుగురు మావోయిస్టు నేతలపై ఉన్న రివార్డు మొత్తాన్ని డీజీపీ శివధర్‌రెడ్డి వారికి అందజేశారు. తిరుపతి, రాజిరెడ్డికి ఒక్కొక్కరిపై రూ.25 లక్షల చొప్పున ఉన్న రివార్డును, చొక్కారావు, నర్సింహారెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున ఉన్న రివార్డును కలిపి మొత్తం రూ.90 లక్షలను వారికి అందజేశారు. వీరికి పునరావాస పథకం ద్వారా అందే ఇతరత్రా అన్ని ప్రయోజనాలనూ త్వరలో అందిస్తామని తెలిపారు.

## పలుమార్లు ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకొని..

ములుగు జిల్లాకు చెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ 28 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో తెలంగాణలో వివిధ స్థాయిల్లో పనిచేశారు. 2019లో మావోయిస్టు పార్టీ సైనిక వ్యవహారాల ఇన్‌చార్జిగా దామోదర్‌ను తెలంగాణ కమిటీలో నియమించారు. ఆ తర్వాత గత ఏడాది నుంచి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ తెలంగాణలో జరిగిన పలు కీలక ఘటనల్లో ఆయన పాల్గొని పలుమార్లు ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్నారు. కాగా, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఒకటో బెటాలియన్‌లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్న, ఆంధ్రాకు చెందిన నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న గత ఏడాది నుంచి తెలంగాణ కమిటీలో పనిచేస్తున్నారు. మావోయిస్టు పార్టీలో ఆయన ప్రస్థానం 36 ఏళ్లు.

## రాజకీయ జీవితం కొనసాగిస్తా: దేవ్‌జీ

అనారోగ్య సమస్యలతోనే తాము రహస్య జీవితాన్ని వదిలి వచ్చామని, వ్యక్తిగత జీవితం కోసం కాదని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అన్నారు. ప్రజా సమస్యలపై తమ పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. తాను రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తానని, నమ్మిన సిద్ధాంతాన్ని కాపాడుకుంటానని స్పష్టం చేశారు. చెప్పాల్సిన విషయాలు చాలా ఉన్నాయని, అన్నీ త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.

## మావోయిజానికి ముగింపు లేదు: రాజిరెడ్డి

మావోయిజానికి ఎప్పుడూ ముగింపు ఉండదని, పోరాట పద్ధతుల తీరు మాత్రమే మారుతుందని మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తున్నవారిని సంఘటితం చేసుకుంటూ తాను ప్రజాక్షేత్రంలోనే ఉంటానన్నారు. ప్రజాస్వామిక పద్ధతుల్లో పనిచేస్తామని, అయితే పార్లమెంటరీ వ్యవస్థ వైపు తాను వెళ్లనని స్పష్టం చేశారు. తమ ఆలోచనల విస్తృత రూపాన్ని త్వరలో ప్రజల ముందు ఉంచుతానని తెలిపారు.

## నేపాల్‌లో గణపతి.. తెలంగాణ పోలీసుల అదుపులోకి!

మావోయిస్టు పార్టీ ప్రస్తుత కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ కార్యదర్శి ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతితోపాటు ఆయన భార్య జోడే రత్నాబాయి అలియాస్ సుజాతను నేపాల్‌లో తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో వీరిద్దరిని సైతం మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. అనారోగ్యంతో బాధపడుతూ న డవలేని స్థితిలో ఉన్న గణపతికి అడవుల్లో షెల్టర్ ఇవ్వడం ప్రయాసగా మారడంతో ఆయనను పార్టీ నాయకత్వం రెండేళ్ల క్రితం నేపాల్‌కు తరలించినట్లు తెలుస్తోంది. దేవ్‌జీ లొంగుబాటుకు వచ్చిన తర్వాత గణపతికి సంబంధించిన కీలక సమాచారం పోలీసులు ధ్రువీకరించుకుని ఆయన లొకేషన్‌ను గుర్తించినట్లు సమాచారం.

# 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది.మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప , సిటీఎం శ్రీదేవి సిఈ(ఐటి) శ్ శ్రీదేవి,హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు సుధాపరిమళ , శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

వరంగల్,ఫిబ్రవరి24 కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు.

# నైపుణ్యాభివృద్ధి..అభివృద్ధి వ్యూహం

➢ మొదటి పేజీ తరువాయి

డిజిటల్ పరికరాలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళికలను అమలు చేస్తున్నామని వివరించారు. కన్హా శాంతి వనంలో నిర్వహించిన ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ 2025?26 దక్షిణ ప్రాంత పోటీల ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఎ÷-లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ క్రాంతి వేస్లీ, ఐఏఎస్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సౌత్ ఇండియా స్థాయి పోటీలలో మొత్తం 63 నైపుణ్య విభాగాల్లో 350కి పైగా పోటీదారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా 123 మంది యువతులు పాల్గొనడం ప్రోత్సాహకరంగా నిలిచింది. సంప్రదాయంగా పురుషాధిక్యంగా భావించే కేబినెట్ మేకింగ్, కార్పెంట్రీ, ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్స్, ప్లంబింగ్, హీటింగ్ వంటి రంగాల్లో 20 మంది మహిళలు పోటీ చేయడం సామాజిక మార్పుకు నిదర్శనంగా నిలిచింది.3డి డిజిటల్, అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోనమస్ మొబైల్ రోబోటిక్, బ్యూటీ థెరపీ, బ్రిక్ లేయింగ్, కేబినెట్ మేకింగ్, కార్పెంట్రీ తదితర విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు మంత్రి గారు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఈ రోజు కేవలం సర్టిఫికెట్ల గురించినది కాదు. ఇది కృషి, క్రమశిక్షణ, అంకితభావం మరియు ప్రతిభను గౌరవించే రోజు. ఇక్కడ ఉన్న యువతను చూసినప్పుడు దేశ భవిష్యత్తుపై అపారమైన విశ్వాసం కలుగుతోంది అన్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ విద్యాసంస్థలు మరియు పరిశ్రమల మధ్య వారధిగా కీలక పాత్ర పోషిస్తోందని, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కరణ సామర్థ్యం, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను శిక్షణలో భాగం చేశామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేంద్రంగా ఎదిగిందని, అందుకే ంఎ, రోబోటిక్స్, మెకాట్రానిక్స్, డేటా అనలిటిక్స్, గ్రీన్ టెక్నాలజీస్ వంటి రంగాల్లో నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. 'నైపుణ్యాభివృద్ధి కేవలం ఉపాధి కోసం మాత్రమే కాదు, సాధికారత కోసం కూడా. ఒక యువకుడు లేదా యువతి నైపుణ్యం నేర్చుకుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, గౌరవం వస్తుంది, స్వతంత్రత సాధ్యమవుతుంది. నైపుణ్యం ఉన్న వారు అవకాశాల కోసం ఎదురుచూడరు, వారు అవకాశాలను సృష్టిస్తారని మంత్రి స్పష్టం చేశారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మరియు కార్పొరేటర్స్ కి మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో సన్మానం.







**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23/ అక్షరం న్యూస్ – :**
భద్రాద్రి కొత్తగూడెం శేషగిరి భవన్లో సిపిఐ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన సిపిఐ మేయర్ మూడ్ గణేష్ కి మరియు కార్పొరేటర్స్ కి మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం శేషగిరి భవన్లో సిపిఐ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన సిపిఐ మేయర్ మూడ్ గణేష్ కి మరియు కార్పొరేటర్స్ మునిగడప పద్మజ, పాలమూరు ధనలక్ష్మి, గద్దం శాంతి ప్రియ, పడాల ఆకాంక్ష, మందం హరిత, శ్యామల వీరికి మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మరియు సాబీర్ పాషా వీరితోపాటు మహిళల అందరి సహకారంతో నేను గెలవడం జరిగినది అని నేను ప్రజల మనిషిని మీకు ఏ టైంలో ఎలాంటి సమస్య వచ్చిన మీ అందరికీ అందుబాటులో ఉంటానని అలాగే కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాష, అడుగుజాడల్లో నడుస్తూ వీరి ఆశయాల తో మన కొత్తగూడెం కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని మీ అందరికీ తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, ఆర్గనైజ్ సెక్రటరీ కర్నరత్నకుమారి , సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి , మిడ్ డే మీల్స్ జిల్లా నాయకురాలు ఎస్ విజయలక్ష్మి, ప్రజానాట్యమండలి జిల్లా నాయకురాలు దార్ల లక్ష్మి, అనసూయ, మాజీ వార్డు నెంబర్ శాంతి, లత, లక్ష్మి వీరందరి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగినది, ఈ సందర్భంగా మూడ్ గణేష్ మాట్లాడుతూ మహిళలను గౌరవించడం మన సంప్రదాయం మీ అందరి సహకారంతో గెలిచిన వాడిని అంటూ ప్రతి ఒక్క మహిళను శాలువాతో సత్కరించడం జరిగినది. ఇదే అభిమానం మంచితనం ఎప్పటికీ ఉండాలని కూనంనేని , సాబీర్ పాషా అడుగుజాడల్లో నడుస్తూ మన నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని మీ అందరికీ మహిళా సమాఖ్య నుండి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు.

# మాజీ మంత్రి వనమా ఆశీస్సులు తీసుకున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 24 / అక్షరం న్యూస్ – :**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన కార్పొరేటర్లు మంగళవారం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు సాగర్ మల్హోత్రా, గుణ చరిత్, మల్లెల స్వప్న, బత్తుల మధుచంద్, సింధు తపస్వి, గుగులోత్ రాంబాబు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల రవిచంద్ర, భట్టు మంజుల, శంకర్, వీరన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# 28న జరుగు ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర మహిళా సదస్సును జయప్రదం చేయండి.

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కీనేని సత్యనారాయణ.**




భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 24 / అక్షరం న్యూస్ – : ఈనెల 28వ తేదీన హైదరాబాద్ లో జరుగు ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర మహిళా సదస్సును జయప్రదం చేయాలని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కీనేని సత్యనారాయణ కోరారు. మంగళవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన పిలుపులో భాగంగా బ్లాక్ కోట్స్ ఫర్ బ్లూ రెవల్యూషన్ మహిళా న్యాయవాదుల హక్కులు, సమస్యలు, భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని, మహిళ న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, సామాజిక, ఆర్థిక సమస్యలపై నిరంతర పోరాటం చేయడమే కాకుండా, ప్రత్యేకంగా అట్టడుగు వర్గాల న్యాయవాదులను విద్య ద్వారా మాత్రమే విముక్తి చేయాలనే లక్ష్యంతో 365 రోజులు ఆన్లైన్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జ్ (జె సి జె),అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఏ పి పి) తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు నిరంతరంగా అందిస్తున్న ఏకైక న్యాయవాద సంస్థ ఐ.ఎల్.పీ.ఏ నిలుస్తోందని. మహాత్మా జ్యోతిబా ఫూలే, బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆధారంగా చేసుకొని, సమానత్వం, న్యాయం, సామాజిక చైతన్యాన్ని లక్ష్యంగా పెట్టుకొని మహిళ న్యాయవాదుల మధ్య అవగాహన పెంచుతూ, వృత్తిలో వెనుకబడిన వర్గాలకు దిశానిర్దేశం చేసే ఈ రాష్ట్ర మహిళా మహాసభను అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలోఐ.ఎల్.పీ.ఏ సభ్యులు పోసాని రాధాకృష్ణ, జే.గోపికృష్ణ, యెర్రా కామేష్, ఎర్రపాటి కృష్ణ, ఉట్ల.రాజేశ్వరరావు, అంబటి రమేష్, మారపాక రమేష్, సమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే ని కలిసి సంఘీభావం తెలిసిన సంధ్యారాణి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కామారెడ్డి లో ఇటీవల ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇంటి పై దాడి జరిగిన సంఘటనపై రామగుండం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి
కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డినీ కలిసి సంఘీభావం తెలిపారు. మంగళవారం రామగుండం నుంచి ఆమె కామారెడ్డి వెళ్లారు.
రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై ఒత్తిడి తీసుకురావడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమని, అయితే అధికార గుండాయిజం ద్వారా ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలని ప్రయత్నించడం తగదని అన్నారు.బీజేపీ కార్యకర్తలు ఇప్పటివరకు సంయమనం పాటిస్తూ ఉన్నారని, కానీ వారిని ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే చర్యలు కొనసాగితే పరిస్థితులు తీవ్రమవుతాయని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇటువంటి ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ చట్టబద్ధమైన మార్గాల్లో పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.



ఎమ్మెల్యే వెంకట్రమణారెడ్డిని కలిసిన వారిలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ బీజేపీ నాయకులు కందుల పోచం, మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, గుండబోయిన భూమయ్య, బూడిద హర్ష, శిలరపు కల్యాణ్, జక్కని బాల కిషన్, తదితరులు ఉన్నారు

# ఎర్రివ్ ఆలీవ్ కార్యక్రమం లో భాగంగా హెల్మెట్ అవగాహనా కార్యక్రమం.



వరంగల్ జిల్లా (క్రైమ్)/పార్వతగిరి సర్కిల్/ సంగెం మండలం/ ఫిబ్రవరి 23/అక్షరం న్యూస్:
ఎర్రివ్ ఆలీవ్ ఫేజ్ 2 లో భాగంగా సిఐ పర్వతగిరి రాజగోపాల్, ఎస్సై వంశీకృష్ణ సంగెం మండలంలో వివిధ గ్రామాలను టూ వీలర్స్ పై హెల్మెట్ ధరించి తిరిగి ప్రజల్లో చైతన్యం వచ్చేవిధంగా మండల కేంద్రంలో ర్యాలీలో ప్రయాణించారు. తరువాత సంగెం మండల కేంద్రంలో ప్రోగ్రామ్ నిర్వహించి ప్రజలకు హెల్మెట్ పై అవగాహన వచ్చేవిధం గా సిఐ. రాజగోపాల్ మాట్లాడుతూ ప్రమాదాలు ఎలాంటి సమయం వస్తాయో తెలువదు రోడ్డు పై వెళ్ళేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ఎదురుగా వస్తున్నా వాహనాలను చూస్తూ వాహనాలను నడుపుతూవెళ్ళాలి అని అన్నారు . నిన్న మేము వెళ్ళుతున్న క్రమంలో కొన్ని నిముషాల ముందు ఒక్కవాహనం దారుడు అదుపు తప్పి క్రిందపడటం వాళ్ళు తలకు చాలా పెద్ద గాయం కావడం జరిగింది అని అన్నారు. కానీ అతను హెల్మెట్ల్ ధరించి ఉండి ఉంటే మాములు గాయలతో బయటపడు అని భధాకరంగా చెప్పారూ. అనంతరం ఎస్ఐ వంశీ కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతా కాలంలో మన మండలంలో వాహన రద్దీ అధికంగా పెరగడం వల్ల ప్రజలు రోడ్డులపై వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలి అని సూచించారూ. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని అక్రమాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులా ?.

## --బి.జె.పి. జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 24, అక్షరం న్యూస్.**
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బయట పెడితే అక్రమ కేసులు పెట్టడం ఏంటని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మాట్లాడుతూ, కామారెడ్డి లో షబ్బీర్ అలీ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని న్యాయబద్ధంగా బయట పెట్టిన ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి పై కేసులు పెట్టడం సరైనది కాదని, ప్రశ్నించేందుకు వెళుతున్న రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును అడ్డుకొని గృహ నిర్బంధం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు అద్దం పడుతుందని విమర్శించారు. గతంలో 9 సంవత్సరాలు బి.ఆర్.ఎస్ వ్యవహరించిన తీరుకు మించి ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, దేశవ్యాప్తంగా బిజెపి పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, పార్టీ శ్రేణులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మెండే శంకరయ్య, ఎల్లంకి రాజు, కొల్లూరి సంతోష్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, ఎర్రం సంతోష్ రెడ్డి, మహేష్ పటేల్, వలస సాయి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**-జిల్లా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసిన కొండి సతీష్**



పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్;
టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం జిల్లా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ కొండి సతీష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసి మానవతా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.
ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ నిరంతరం ప్రజాసేవ చేస్తున్న నాయకుడు శ్రీనుబాబు అని కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందించి సమస్య పరిష్కారం చేసే ఆపద్బంధవుడు శ్రీనుబాబు అని ప్రశంసించారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.
శ్రీనుబాబు ఇలాంటి జన్మదిన వేడుకలను నిండు నూరేళ్లు జరుపుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంకె రామూర్తి, ఈర్ల ప్రవీణ్, మామిడి రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోటీపడుతున్న ఉద్యోగులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం ఎన్టిపిసి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలు ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నిన్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. మంగళవారం రాత్రి 8 గంటలకు నామినేషన్ల పరిశీలన పూర్తిచేసి, అర్హులైన అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల అధికారులు ప్రకటించారు.ఈసారి మునుపెన్నడూ లేనివిధంగా పదవుల కోసం తీవ్ర పోటీ నెలకొంది.
ముఖ్య పదవులకు పోటీ పడుతున్న అభ్యర్థులు ఇలా ఉన్నారు:
జనరల్ కార్యదర్శి పదవి కోసం:
ఎస్ గోపాల్ రావుజి మహేష్సి రంజిత్ కుమార్శ్రీకాంత్ కెపీ వీరబాబుకె వేద వర్ధన్
వి కృష్ణయ్యఅలోక్ కుమార్ సింగ్ఎం రాజనర్సయ్యఉపాధ్యక్షుడు పదవి కోసం:
ఆర్ సంపత్ఎస్ గోపాల్ రావుఇ సతీష్ కుమార్జి మహేష్సి రంజిత్ కుమార్శ్రీకాంత్ కె
పీ వీరబాబుకె వేద వర్ధన్ఎన్ బాలసుబ్రహ్మణ్యంబి అంజయ్యసుజీత్ కుమార్ అగ్రహారిఅలోక్ కుమార్ సింగ్సంయుక్త కార్యదర్శి పదవి కోసం:ఆర్ సంపత్ఎస్ గోపాల్ రావుఇ సతీష్ కుమార్జి మహేష్సి రంజిత్ కుమార్శ్రీకాంత్ కెకె వేద వర్ధన్
మూడు కమిటీ మెంబర్ల పదవుల కోసం ఏడుగురు పోటీ పడుతున్నారు. ఈసారి ప్రధాన కార్యదర్శి పదవికి 9 మంది పోటీ చేయడం విశేషం. మాజీ ప్రధాన కార్యదర్శి మెరుగు రాజా నరసయ్య కూడా ఈసారి పోటీపడుతుండగా, గుర్తింపు యూనియన్ బిఎంఎస్ నుంచి రంజిత్ మహేష్ పోటీలో ఉండగా ఐఎన్టీయూసీ నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ గోపాలరావు, ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య కూడా బరిలో ఉన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మునిసిపల్ చైర్మన్ : పద్మ శ్రీకాంత్





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 24/అక్షరంన్యూస్: నూతనంగా ఎన్నికైన ఎల్లా రెడ్డి మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ము న్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకు లతో కలిసి మంగళవారంహైదరాబాద్ లో నిఎమ్మెల్యేమదన్మోహన్ నివాసంలో మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అం దించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూత నమున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్ ను శాలు వా కప్పి అభినందనలు తెలిపారు ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించిపట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉం డాలని దిశానిర్దేశంచేశారుపట్టణ అభివృద్ధి కి ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఎంతో అవసరమని ఎల్లారెడ్డి మున్సిపాలిటీని ఉ త్తమమున్సిపాలిటీగాతీర్చిదిద్దడానికిరాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులను సమకూర్చి ప ట్టణంలోని ప్రధాన సమస్యలను పరిష్కరిం చాలనిఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఎమ్మెల్యేకు విన్నవించారు సా నుకూలంగాస్పందించిన ఎమ్మెల్యే మదన్మో హన్ మున్సిపల్ పాలకవర్గానికి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని ఎల్లారెడ్డి పట్టణాన్నిగతంలోలేని వి ధంగాఅభివృద్ధిపరిచి రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్ మత్తమాల్ సర్పంచ్ విజయ్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మునిసిపల్ కౌన్సిలర్ దశరథం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కు రుమసాయిబాబా మంచిర్యాలవిద్యా సాగ ర్ మాజీ మండల కోఆప్షన్ మెంబర్ కాంగ్రె స్ పార్టీ నాయకుడు రఫీక్ తదితరులు పా ల్గొన్నారు

# ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**సీఎస్ రామకృష్ణ రావు**

**ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ**

**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**

**ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**





**ఖమ్మం ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**

ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందోబస్తు తో పటిష్టంగా చేపట్టాలన్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా తనిఖీలు చేసి, ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణాశాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురులింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహ, అధికారులు, పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్ర్రాల్లో మౌలిక వసతులు పూర్తిగా కల్పించాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు**

**ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశంలో కీలక ఆదేశాలు**

**ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్మీడియట్, పదో తరగతి (ఎస్ఎస్ సి) పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో మంగళవారం రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రానా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య హైదరాబాద్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇంటర్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీటీవీ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను చురుకుగా పనిచేయించేలా చర్యలు తీసుకోవాలని, చీఫ్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను ఖచ్చితంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాల బయట విద్యార్థులు, సిబ్బంది సౌకర్యార్థం క్లాస్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి సెక్షన్ ను అమలు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన కిట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, అవసరమైన ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో రేపటి నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 25, 2026 నుండి మార్చి 18, 2026 వరకు ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,685 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రపరిచే ప్రక్రియలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు కల్పించినట్లు తెలిపారు. మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు నిర్వహించనున్న పదో తరగతి (రాజ) పబ్లిక్ పరీక్షలకు అవసరమైన సదుపాయాల కల్పన కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సాధారణ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడనున్నాయని చెప్పారు. జిల్లాలో 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు నమోదు కాగా, మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయం, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విధుల్లో పాల్గొనే అధికారులు తప్పనిసరిగా తమ ఐడీ కార్డులు ధరించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు . సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో కి ఫోన్ లు మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు తీసుకు వెళ్లకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

ఇంటర్, పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సమన్వయంతో, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డిపిఓ సుధీర్, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత, రవాణా శాఖ అధికారి, టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచనరాణి , ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారత్ విభిన్న సంస్కృతుల నిలయం






### ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**

మై భారత్ -- ఖమ్మం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల యువజన మార్పిడి కార్యక్రమం మంగళవారం హోటల్ సూర్య తేజ ప్రైమ్ బ్యాంకెట్ హాల్ లో ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ నుండి 40 మంది యువతీ, యువకులు ఖమ్మం జిల్లా సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవడం, చారిత్రక ప్రదేశాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను గురించి అవగాహన చేసుకోవడం, వారి సంస్కృతి సాంప్రదాయాలను స్థానిక యువతకు తెలియపరచడం, జాతీయ సమైక్యత ను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం 24 ఫిబ్రవరి నుంచి 28 ఫిబ్రవరి వరకు నిర్వహించబడనుంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి మై భారత్ -- ఖమ్మం ఉప సంచాలకులు చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ---

భారతదేశ యువత జాతీయ నిర్మాణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, స్వామి వివేకానందుల ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ప్రతి భారత యువకుడు ఇతర మతాలు, సంస్కృతులను గౌరవిస్తూ, ఎలాంటి ద్వేష భావాలు లేకుండా ఐక్యతతో జీవించాలని సూచించారు. ఇటువంటి అంతర్రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమాలు యువతలో సోదరభావాన్ని పెంపొందించి, జీవితాంతం ఆనందంగా జీవించే శక్తిని ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా హాజరైన డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ ---

దేశ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, ఎలాంటి ఆశలు లేకుండా సమాజానికి సేవ చేసే గుణం యువతలో పెరగాలని అన్నారు. విద్యాభ్యాస దశలోనే యువతను గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం విస్తృతంగా భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామాల సమస్యలు ఏమిటి, వాటిని ఎలా పరిష్కరించాలనే అవగాహన యువతకు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ అకౌంట్స్ అధికారి కమరతపు భాను చందర్, యువజన సంఘాల అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్, సయ్యద్ షారుక్ ఇమ్రాన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ అంతర్ జిల్లా యువజన మార్పిడి కార్యక్రమం యువతలో జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## జీవితంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చు

**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి**

**ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఏరైవ్-ఏలైవ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 24 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమే ఏరైవ్-ఏలైవ్-2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఏరైవ్-ఏలైవ్ క్యాంపెయిన్-2026 రెండవ విడుతలో భాగంగా మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. సుమారుగా 3000 మంది విద్యార్థిని, విద్యార్థులు వివిధ కళాశాలలు, పాఠశాలల నుండి హాజరయ్యారు. ముందుగా మిమిక్రీ కళాకారుడైన రమేష్ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపరిచారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు. చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు. ఓటీపి, హనీ ట్రాప్, ఆన్లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

**గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్,3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ్, రమాదేవి, విజయ, రాకేష్, విజయసింహారెడ్డి, ఉమ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు...

- పెద్దపల్లి సర్కార్ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు...
- కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణి...
- గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్;

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో మంగళవారం రోజున పెద్దపల్లి మున్సిపల్,మండలానికి చెందిన 213 మంది లబ్ధిదారులకు 2,13,49,737 /- కోట్ల రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడారుసీఎం రేవంత్ రెడ్డి.. మంత్రి శ్రీధర్ బాబు గార్ల సహకారంతో పెద్దపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలోనే బస్సు డిపో, బైపాస్ రోడ్డు,సర్కార్ దావఖాన తదితర అభివృద్ధి పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. తమ పాలనలో అవినీతికి తావు లేదని నీతివంతమైన పాలన ను అందిస్తూ ప్రజల అభిమానాన్ని పొందామని అందుకు ఇటీవల జరిగిన ఎన్నికలే నిదర్శనం అన్నారు మరియు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఆర్టీసీబస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్, రైతు లకు 2లక్షల వరకు రుణమాఫీచేసి, 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమచేశామన్నారు. ఆరోగ్య శ్రీద్వారా రూ.10 లక్షలవరకు పెంచి ఉచితవైద్యాన్ని అందిస్తు న్నామని గుర్తుచేశారు.కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నాయ్యర్ మార్కెట్ చైర్మన్ మల్లారెడ్డి.. తాసిల్దార్ రాజయ్య తోపాటు పలువురు కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక చర్యలపై కట్టుదిట్టమైన చర్యలతో మహిళలు,

# ప్రజలు పోలీసులపై నమ్మకం,భరోసాతో నిర్భయంగా ఉండగలరు

- పెండింగ్ కేసులపై త్వరితగతిన వేగవంతమైన విచారణకు ఆదేశాలు
- సాంకేతిక ఆధారాలతో నేరాల నియంత్రణకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈ రోజు జనవరి నెలవారీ నేరసమీక్ష సమావేశం భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ గారు పెద్దపల్లి,మంచిర్యాల జోన్ల పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి డీసీపీ, అడిషనల్ డీసీపీ (అడ్మిన్),ఏసీపీలు, సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.పోలీస్ స్టేషన్,డివిజన్,జోన్ వారీగా పెండింగ్ కేసుల స్థితిగతులు, నేరస్థుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్ షీట్ల దాఖలుపై పోలీస్ కమిషనర్ సమీక్షించారు.ముఖ్యంగా గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు,ఆస్తి నేరాలు, పోక్సో,మిస్సింగ్, గంజాయి,రోడ్డు ప్రమాదాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, గతంలో జరిగిన లోపాలు మరియు భవిష్యత్తులో కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడంతో పాటు కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలని సూచించారు.పాత మరియు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (ఖ× ఒ ూ) కేసులను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి కేసును పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించాలని సూచించారు.ముఖ్యంగా మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సాక్ష్యాధారాలను బలంగా కోర్టులో సమర్పించి, నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ప్రధాన సూచనలు:

ప్రతి కేసులో ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలి. దర్యాప్తు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. సంఘటన స్థలాన్ని సందర్శించి, ఫిర్యాదులో ఉన్న అంశాలపై సమగ్ర విచారణ చేసి, సాక్ష్యాధారాలు సేకరించి ప్రతి అంశాన్ని వీడియో రికార్డింగ్ చేయాలి.మరియు పోక్సో కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందేలా చూడాలి. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, వేగంగా స్పందించే చర్యలు తీసుకోవాలి. బాడిలీ నేరాలు, హత్య, హత్యాయత్నం మరియు ఇతర గ్రేవ్ కేసుల్లో రౌడీ షీటర్ల ప్రమేయం ఉన్న కేసుల్లో నిందితుల అరెస్టులు,చార్జ్ షీట్లు పెండింగ్‌లో ఉండకూడదు.ప్రతి శనివారం కమిషనరేట్ మరియు పోలీస్ స్టేషన్ పరిధిలో కోర్ట్ కానిస్టేబుల్‌తో కోర్టు సంబంధిత అంశాలపై సమావేశం నిర్వహించాలి. కన్విక్షన్ రేటును పెంచేందుకు కృషి చేయాలి. నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించి, బాధితులకు సకాలంలో సహాయం అందించాలి. గంజాయి,డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కమిషనరేట్‌లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.గంజాయి అక్రమ రవాణా,రౌడీషీటర్ల చట్టవ్యతిరేక చర్యలను కట్టడి చేస్తే నేరాల నియంత్రణ సాధ్యమవుతుంది. మహిళలు,ప్రజలు ఎలాంటి భయం లేకుండా రాత్రిపూట కూడా పోలీసులపై నమ్మకం,భరోసాతో ధైర్యంగా బయట తిరగగలరు. మీ మీ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక శ్రద్ధతో పెట్రోలింగ్ నిర్వహించాలి.బ్లూ కోట్స్,పెట్రో కార్ సిబ్బంది,పాయింట్ బుక్స్‌ను తనిఖీ చేస్తూ ఉండాలి.చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు."అరైవ్--అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.రోడ్డు ప్రమాదాల వలన ప్రాణ నష్టం జరగకుండా ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పిస్తూ చైతన్యం తీసుకురావాలి.రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో సమన్వయంగా పనిచేసి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి కారణాలపై విశ్లేషణ చేయాలి.గ్రామీణ రోడ్డు సేఫ్టీ కమిటీలతో సమావేశాలు నిర్వహించి,రోడ్డు సేఫ్టీ వాలంటీర్లను ఏర్పాటు చేయాలి. రాబోయే 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉంటుంది.పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లడం,పరీక్ష అనంతరం జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్‌కు తీసుకురావడం వరకు భద్రత కల్పించాలి. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తులో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరంగారెడ్డి మరియు కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఇన్‌స్పెక్టర్లు,వివిధ విభాగాల అధికారులు,ఎస్సైలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి పార్థీవ దేహం దానం..!

- అభినందించిన సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నరేందర్
- సహకారం అందించిన సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా గుర్రంపల్లి గ్రామానికి చెందిన ఒడ్నాల చంద్రయ్య (72) అనే వృద్ధుడు అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఈనెల 21న పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని దహనం చేయకుండా గ్రామ పెద్దలు స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ తొగరి సంపత్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం ఆధ్వర్యంలో పార్థివదేహాన్ని రామగుండం మెడికల్ కాలేజీకి దానం చేయడానికి ముందుకు వచ్చారు. మృతి చెందిన చంద్రయ్యకు కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ లేకపోవడంతో, వారితో సన్నిహితం ఉన్న సర్పంచ్ తొగరి సంపత్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం ఈ నిర్ణయం తీసుకోవడానికి అంగీకారం తెలిపారు. ముందుగా మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురిలో భద్రపరిచారు. పోలీస్ స్టేషన్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తో పాటు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలు సేకరించి మంగళవారం రామగుండం మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్మెంట్ కు సమర్పించారు.

అనంతరం సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ నరేందర్ ద్వారా పార్థివదేహాన్ని అనాటమీ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ శశికాంత్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో అప్పగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. చంద్రయ్య పార్థివ దేహాన్ని కాల్చకుండా, పూడ్చకుండా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దానం చేయడానికి తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామ పెద్దలే జోక్యం చేసుకొని ముదుకురవడం గొప్ప విషయం అన్నారు. పార్థివ దేహాన్ని దానం చేయడానికి, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు కూడా సహకారాన్ని అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరు మరణానంతరం విలువైన పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీలకు దానం చేయాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న గ్రామ పెద్దలను జిజిహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ అరుణ, ఆర్ఎంఓలు కృపాబాయి, దండే రాజు, రేణుక, అనాటమీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ కల్పన తదితరులు అభినందించారు. గ్రామ పెద్దలను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రతినిధులు లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు తదితరులు అభినందించారు. పార్థీవ దేహాన్ని దానం చేయడానికి సహకారాన్ని అందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు తోపాటు మెడికల్ కాలేజీ, జీజీహెచ్ ఆస్పత్రి అధికారులు, సిబ్బందికి, పోలీస్ అధికారులకు, గ్రామ సర్పంచ్ తొగరి సంపత్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

- జిల్లా సర్పంచ్ ఫోరం నాయకుడు ఆర్ల నాగరాజు ఆధ్వర్యంలో



పెద్దపల్లి, ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్;

పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్లా శ్రీనుబాబు జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జిల్లా సర్పంచ్ల ఫోరం నాయకుడు ఆర్ల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు , లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో అభిమానం సంపాదించుకున్న నాయకుడు శ్రీనుబాబు అని కొనియాడారు. ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని కోరారు. రానున్న రోజుల్లో పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శ్రీను బాబు కృషి ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్, పన్నూరు సర్పంచ్ మహేష్,తోటగోపాయ్యపల్లి సర్పంచ్ రమేష్, నగరంపల్లి సర్పంచ్ శ్రీలత, నాగారం సర్పంచ్ శ్రీదేవి రెడ్డి, కన్నాల సర్పంచ్ గట్టయ్య తదితరు సర్పంచులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల మూసివేత, భద్రతపై అవగాహన




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక ఇల్లందు క్లబ్‌లో మంగళవారం బొగ్గు గనుల సర్వే, గనుల మూసివేత ప్రణాళిక, గనుల భద్రతా నిబంధనలు మరియు పర్యావరణ పరిరక్షణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గనుల సర్వే విధానాలు, శాస్త్రీయ గని మూసివేత ప్రక్రియ, గనుల భద్రతా నియమావళి అమలు, పర్యావరణ సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి శ్రీ డి. లలిత్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాదు ప్రాంతం--2 గనుల భద్రతా ఉప సంచాలకులు శ్రీ ఎన్. నాగేశ్వరరావు హాజరయ్యారు. విశిష్ట అతిథిగా దక్షిణ మధ్య మండల గనుల భద్రతా కార్యాలయ ప్రధాన సర్వేయర్ శ్రీ టి. శ్రీనివాస శర్మ, గౌరవ అతిథిగా కార్పొరేట్ సర్వే విభాగ ప్రధాన అధికారి శ్రీ ఎన్. రాఘవేంద్రరావు పాల్గొన్నారు.ముందుగా సింగరేణిలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన కార్మికుల స్మృతికి నివాళిగా ఒక నిమిషం మౌనం పాటించారు.అనంతరం దృశ్య ప్రదర్శన ద్వారా గనుల సర్వే విధానాలు, గనుల మూసివేత ప్రణాళిక అమలు విధానం, గనుల భద్రతా నిబంధనలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. గనులను శాస్త్రీయ పద్ధతిలో మూసివేయడం ద్వారా భవిష్యత్తులో పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా చూడాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా హాజరైన అధికారుల నుండి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.జి. ప్రాంతం, బెల్లంపల్లి ప్రాంతం, కొత్తగూడెం ప్రాంతాల సర్వే అధికారులు, ఏరియా రక్షణ అధికారులు, వివిధ గనుల ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 18వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచిన కొలిపాక సంపత్‌కు ఘన సన్మానం



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్‌గా ఇటీవల ఎన్నికైన కొలిపాక సంపత్ నీ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి పట్టణంలోని సంపత్ గారి స్వగృహంలో ఆత్మీయ వాతావరణంలో జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ వైస్ చైర్మన్ బొజ్జం సారయ్య, డైరెక్టర్లు బోయి ఆర్. శ్రీకాంత్, రెండ్ల కోటయ్య, పెద్దపల్లి సుజాత పోషం, తాళ్ల తిరుపతి, ఐలవేణి వీరస్వామి, చిట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే జిల్లా మత్స్యశాఖ చైర్మన్ కొలిపాక నరసయ్య ముఖ్యంగా హాజరై కౌన్సిలర్‌ను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 18వ వార్డు అభివృద్ధికి కౌన్సిలర్ కొలిపాక సంపత్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తారని, ముఖ్యంగా మత్స్యకారుల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల విశ్వాసంతో గెలిచిన సంపత్ గారు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

# సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణ విజయవంతం

- ...పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా సర్టిఫికెట్ల పంపిణీ

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్;

మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల, పెద్దపల్లిలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన రెండో దశ ఐదు రోజుల ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆంథర్‌గావ్, ధర్మారం, ఎలిగేడ్, జూలపల్లి, మంథని, ముత్తారం (మంథని) మరియు రామగిరి మండలాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ పూర్తి చేసిన సర్పంచులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్పంచ్‌గా ఎన్నిక కావడం ఒక గొప్ప బాధ్యతతో కూడిన అవకాశమని, రాబోయే ఐదేళ్ల పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పని చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి శ్రీ వీర బుచయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షకులుగా డీఎల్పీఓ పెద్దపల్లి శ్రీమతి దేవకి దేవి, డీఎల్పీఓ మంథని శ్రీ కోమురయ్యతో పాటు టీఓటీలు (ఝాం), ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం ద్వారా సర్పంచులకు పంచాయతీ పరిపాలన, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల సమర్థ నిర్వహణపై అవగాహన కల్పించినట్లు అధికారులు తెలిపారు.

# పసికందును హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- కుల దూరాంకారులను వెంటనే అరెస్టు చేయాలి
- పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేలి సాంబయ్య
- బీసీ సంఘం జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉష
- రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 25 అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలోని మల్లన్న జాతరలో రజకులపై జరిగిన దాడిని అదేవిధంగా కుల పిచ్చితో మైకంతో తలకెక్కిన పొగరుతో రెండు నెలల పాపపై పైశాచికంగా దాడి చేసి చంపిన ఘటనపై రజక సంఘం నాయకులు ప్రజాసంఘాల నాయకులు బీసీ సంఘం నాయకులు రామగిరి మండల కేంద్రంలోని సెంటనరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో గల అంబేద్కర్ పూలే విగ్రహాలకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం జిల్లా సమన్వయ కర్త నాగెల్లి సాంబయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకురాలు దాసరి ఉష, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమా వెంకటేశ్వరరావు, బీసీ సంఘం మంథని డివిజన్ అధ్యక్షులు నూనె రాజేశం, అలాగే బీఎస్పీ నాయకులు జనగామ రవికుమార్, బి ఆర్ ఎస్ నాయకులు ఆసం తిరుపతి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం విచారణ జరిపించి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి బాధిత రజకులకు న్యాయం చేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండల రజక సంఘం నాయకులు కోరారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన కూడా రాష్ట్రంలో దేశంలో రజకులపై దాడులు అదేవిధంగా గ్రామ బహిష్కరణలు వెట్టిచాకిరి పనులు ఇంకా కొనసాగుతున్నాయని అనారు. ఇలాంటి కుల పిచ్చితో జరిగే ఘటనలను పూర్తిగా ఖండిస్తున్నామని, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న రెడ్డి జనాభా రెండు శాతం ఉంటే ఇదే రాష్ట్రంలో 30 లక్షల జనాభా కలిగిన రజకులు ఒక్కసారి పిడికిలెత్తి జై కొడితే బీసీలు అంత ముందుకు వస్తారని ఆయన అన్నారు. అదేవిధంగా రాబోయే రోజులలో రజక కుల పెద్దలు ఆలోచించి రెడ్డి సామాజిక వర్గానికి రజక కులవృత్తి పనులు నిలిపివేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని వారు అన్నారు. ఇప్పటికైనా బాధితుల పక్షాన చట్టం ప్రభుత్వం నిలబడి వారికి న్యాయం చేసి నిందితులను కఠినంగా కఠినంగా శిక్షించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్ మరియు రత్నాపూర్ టిఆర్ఎస్ నాయకులు మరియు సీనియర్ జర్నలిస్ట్ పివి రావు, సీనియర్ జర్నలిస్ట్ రజక సంఘం సభ్యులు నల్లూరి లింగయ్య, బీసీ జేఏసీ నాయకురాలు శ్రీమతి అరుణ, పెద్దపల్లి రజకసంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, పెద్దపల్లి రజక విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, రామగిరి మండల అధ్యక్షులు ధర్మల రాజయ్య, పట్టణ అధ్యక్షులు పోన్నం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నూనె రాజేశం మరియు రజక సంఘం నాయకులు నస్పూరి రాయమల్లు చెలికట్ల మల్లేష్, కొదురుపాక భీమయ్య, అలివాల రాజు, కొల్లూరి రాములు, ధర్మల శ్రీనివాస్, ధర్మల భూమయ్య, ముస్కే రాజు, రేగళ్ల రాజేశం, లక్ష్మణ్, బండి సాయి, దర్మల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 34వ డివిజన్ కార్పొరేటర్ స్వప్నప్రియకు కృష్ణానగర్ కాలనీవాసుల సన్మానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 34 డివిజన్ నుండి కాంగ్రెస్ కార్పొరేటర్ గా గెలుపొందిన స్వప్నప్రియ భరత్ గౌడ్ ను స్థానిక కృష్ణా నగర్ బృందావన్ కాలనీ ప్రతినిధులు మహిళలు ఘనంగా సన్మానించారు. మంగళవారం సాయంత్రం బృందావన్ కాలనీలో కార్పొరేటర్ స్వప్నప్రియ భరత్ గౌడ్ లకు జరిపిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కాలనీ నాయకులు ఎం ఆర్ సి గౌడ్, రాజేశం హరికుమార్ రాజనర్సయ్య లతోపాటు కాలనీ మహిళలు పాల్గొని ఘనంగా సన్మానించారు, 34 వ డివిజన్ నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన స్వప్న ప్రియ భరత్ గౌడ్ అందరికీ ఆత్మీయుడని కాలనీ సమస్యలను వెంటవెంటనే పరిష్కరించేందుకు సహకరించాలని ఈ సందర్భంగా కాలనీవాసులు కోరారు ఈ కార్యక్రమంలో అక్కపాక రాజయ్య, జక్కం సత్యనారాయణ, సత్యనారాయణ గోపాల్ రెడ్డి భీమయ్య పురుషోత్తం నరసయ్య నాతోపాటు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నెలలు నిండక పుట్టిన కవల శిశువులకు ప్రాణదాయక చికిత్స

- 19 రోజుల చికిత్స అనంతరం ఆరోగ్యంగా డిశ్చార్జ్



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్;

పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళ ఈ నెల 6వ తేదీన ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోగా, నెలలు నిండక బరువుతక్కువగా ఉన్న కవల శిశువులు జన్మించారు. నెలలు నిండక పుట్టడం వల్ల శిశువులకు శ్వాసక్రియలో తీవ్ర ఇబ్బందులు తలెత్తి, వేగంగా ఊపిరి తీసుకునే పరిస్థితి ఏర్పడడంతో వెంటనే పెద్దపల్లి మాతా--శిశు ఆసుపత్రి (ాచీజఖ)లో చేర్పించారు.

పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వాసుదేవ రెడ్డి గారి నేతృత్వంలో డాక్టర్ రవీందర్, డాక్టర్ అనూష రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ సిరి చందన, డాక్టర్ మహేష్ బృందం శిశువులకు నిరంతర వైద్య పర్యవేక్షణ అందించారు. శిశువులకు ఝూ్రా పరికరం ద్వారా ఆక్సిజన్ అందించడంతో శ్వాసక్రియ క్రమంగా మెరుగుపడింది. ఇన్ఫెక్షన్ రాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ, తగిన యాంటీబయోటిక్స్, గ్లూకోజ్‌లతో చికిత్స అందించడంతో శిశువులు పూర్తిగా కోలుకున్నారు. తల్లి పాలు, కంగారు మదర్ కేర్ విధానం, అవసరమైన మిల్క్ సప్లిమెంట్స్ ద్వారా శిశువుల బరువు కూడా క్రమంగా పెరిగిందని వైద్యులు తెలిపారు. మొత్తం 19 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఈరోజు శిశువులను ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేశారు.

ఈ సందర్భంగా నర్సింగ్ సిబ్బంది తల్లికి శిశు సంరక్షణపై అవసరమైన సూచనలు, సలహాలు అందించడంతో పాటు నెలనెలా చెకప్‌లకు ఎప్పుడు రావాలో వివరించారు.

నవజాత కవల శిశువులపై ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రాణదాయక చికిత్స అందించిన వైద్యులు, ాచీజఖ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

## పట్టణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌పై దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మార్చ్ 5 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 24 అక్షరం న్యూస్;

పట్టణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసినందున పట్టణాలలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అధికారులు దృష్టి సారించాలని, ప్రతి వార్డు పరిధిలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తూ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మార్చ్ 5 నాటికి బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి వచ్చే చెల్లిపులు లబ్ది దారుల అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో పెట్టుబడి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎల్2 జాబితాలోని లబ్ధిదారులను ఎంపిక చేసి అట్టి లబ్ది దారులతోనీ 2 దీంఖ పతకం ఇండ్ల క్రింద నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపిడిఓ లు,ఏ.ఈ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ యాప్ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్
- మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ పై జిపిఓ, ఆర్.ఐ లకు అవగాహన కల్పించిన కలెక్టరేట్ ఏఓ



పెద్దపల్లి ప్రతినిధి , ఫిబ్రవరి- 24 అక్షరం న్యూస్;

మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ పై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ మొబైల్ యాప్ వినియోగం పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిపిఓ, ఆర్.ఐ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లికలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ మాట్లాడుతూ,లి ప్రజలకు ఆదాయ ధృవీకరణ పత్రం యాప్ ద్వారా జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ ప్రవేశ పెట్టిందని, త్వరలోనే ఈ యాప్ ద్వారా ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని అన్నారు. మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం పై గ్రామపంచాయతీ అధికారులు, ఆర్.ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత సమయంలో మన లాగిన్ లోకి వచ్చిన అన్ని దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా డిస్పోస్ చేయాలని అన్నారు. అనంతరం మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం పై ఈ.డి.ఎం కవిత విస్తృతంగా శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి

- వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 24: రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. 'ఎరైవ్.. ఎలైవ్' రెండవ విడతలో భాగంగా మండలంలోని వరం గల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై కోమల్ల టోల్ ప్లాజా వద్ద మంగళవారం రోడ్డు భద్రత నియమాలపై పోలీసుల ఆధ్వర్యంలో ప్రయాణీకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెస్ట్ జోన్ డీసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని,మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టిని తరలిస్తున్న టిప్పర్ సీజ్




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఫిబ్రవరి 24: మండలంలోని కంచనపల్లి గ్రామ శివారు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ను పోలీసులు మంగళవారం పట్టుకొని సీజ్ చేశారు. టిప్పర్ యాజమాని శివరాత్రి రాజుతో పాటు డ్రైవర్ ఎలిశెట్టి అజయ్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. అలాగే ఇసుక, మొరంను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమ రవాణా చేస్తున్న శివరాత్రి రాజు, వరికుప్పుల శేఖర్, శివరాత్రి చిన్నరాజు, అజయ్, పల్లపు సుధాకర్, సుర సుమన్, నూనె రాజును ఇక ముందు ఆక్రమ రవాణాకు పాల్పడకుండ తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## వీర్లపల్లి పాఠశాలలో బోర్వెల్ ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24. పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు 21వ డివిజన్ మండల ప్రజా పరిషత్ గవర్నమెంట్ స్కూల్ కి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో (పంచాయతీ రాజ్) స్పెషల్ గ్రాంట్స్ వీర్లపల్లి స్కూల్ కి మంజూరు చేయగా మంగళవారం స్కూల్లో బోర్వెల్ నిర్మాణం కందుల స్వరూప సతీష్ కార్పొరేటర్, కొక్కిరాల శ్రీనివాసరావు చేతిలో మీదుగా ప్రారంభించారు. అదే విధంగా స్కూలుకు సంబంధించిన ప్రహరీ గోడ మరియు కిచెన్ కు సంబంధించిన రూమ్స్ స్కూల్ కు సంబంధించిన పూర్తిగా కలర్స్ వేయలని అనుమతి ఇచ్చారు. స్కూల్ అభివృద్ధికి స్కూలుకు సంబంధించిన ప నూతన విద్యార్థుల అడ్మిషన్లకి కృషి చేస్తామని కందుల స్వరూప సతీష్ కార్పోరేటర తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా శీను బాబు జన్మదిన వేడుకలు

- **పలు సామాజిక సేవా కార్యక్రమాలు**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 25 అక్షరం న్యూస్:

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరులు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పన్నూర్ గ్రామ యువజన అధ్యక్షుడు ఏరావేణి అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో పన్నూర్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం 100 మందికి పైగా ఇంటర్, పదవ తరగతి విద్యార్థినులకు ప్యాడ్లు, పెన్నులు, స్కేల్లు, పెన్సిళ్లు అందజేసి పరీక్షలు రాయబోయే విద్యార్థినులకు 'ఆల్ ది బెస్ట్' ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మాజీ జడ్పీటీసీ ఎల్లా రామ్మూర్తి రామగిరి మండలం అసంఘటిత కార్మిక అధ్యక్షుడు ఉడుత శంకర్ గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ నీరజ తులసి రామ్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మట్ట రాజు, మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్ , మాజీ వార్డ్ మెంబర్ పెరుమాండ్ల ప్రసాద్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, రామగిరి మండలం మహిళా ఉపాధ్యక్షులు జాగారి రజిత సిద్ధం బన్నీ కొండం రవితేజ శ్రీధర్ వీణ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- **సీఎస్ కె.రామ కృష్ణ రావు**
- **ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ**
- **పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి**
- **ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**
- **పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**
- **ఇంటర్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**



పెద్దపల్లి , ప్రతినిధి ఫిబ్రవరి- 24 అక్షరం న్యూస్;

ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని లిసి.ఎస్.కే రామకృష్ణారావులి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిసమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిసీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ,లి ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా వి ద్యా ర్థు ల ను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పసికందు హత్యపై ఎన్ టి పిసి రజక సంఘం ఆగ్రహం

- **ఎన్టిపిసిలో కొవ్వొత్తులతో నివాళి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో చోటుచేసుకున్న దారుణ ఘటనపై రజక సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లికార్జున స్వామి దేవాలయం కళ్యాణోత్సవ దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబంపై జరిగిన దాడి, ముఖ్యంగా రెండు నెలల పసికందును అమానుషంగా హత్య చేసిన ఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపుతోంది.ఈ ఘటనను ఖండిస్తూ ఎన్టిపిసి పట్టణ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో కొవ్వొత్తులతో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు పూసల శ్రీనివాస్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో రజక సంఘం సభ్యులు, యువకులు పాల్గొన్నారు. అమాయక శిశువు చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.అనంతరం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ నుండి అన్నపూర్ణ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో "కుల వివక్షకు చెక్ పెట్టాలి", "బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి", "నిందితులను వెంటనే అరెస్టు చేయాలి" వంటి నినాదాలతో ప్రాంతం మారుమోగింది.




సంఘటనపై తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పూసల శ్రీనివాస్ మాట్లాడుతూ, కులవివక్షతో రజక కుటుంబాలను గుడి ప్రాంగణం నుంచి బలవంతంగా బయటకు నెట్టి వేయడమే కాకుండా, పసికందుపై అమానుషంగా ప్రవర్తించి హత్య చేయడం మానవత్వానికి మచ్చ అని మండిపడ్డారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసి ఫాస్ట్ట్రాక్ కోర్టు ద్వారా వేగంగా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు."అగ్రకుల అహంకార దాడులు సమాజాన్ని విభజిస్తున్నాయి. ఇలాంటి దుర్మార్గ చర్యలకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి" అని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం, భద్రత కల్పించాలని కూడా కోరారు.ఈ ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని, నిరపరాధ శిశువు మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని రజక సంఘం నాయకులు స్పష్టం చేశారు.

# హెల్మెట్ ధరించిన వారికి పుష్పాలు... లేనివారికి హెల్మెట్ పంపిణీ

- **ప్రాణ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల చివరి వారం నిర్వహించే "అరైవ్--అలైవ్" రెండవ విడత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మున్సిపల్ టీ జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ "అరైవ్--అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ముఖ్య అతిథిగా హాజరై,రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని ప్రజలకు, వాహనదారులకు వివరించారు.హెల్మెట్ ధరించి వచ్చిన వాహనదారులకు పుష్పాలు అందించి అభినందించారు. అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి హెల్మెట్లు పంపిణీ చేసి,భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.సీపీ మాట్లాడుతూ, పోలీసులు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే



చలాన్ విధిస్తారని తెలిపారు. అయితే చలాన్ వల్ల పోలీసులకు లాభనష్టం ఏమీ ఉండదని, కానీ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగితే గాయాలు గానీ,ప్రాణ నష్టం గానీ కలిగి మీకూ,మీ కుటుంబానికీ తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.ఇంటి నుంచి వాహనంతో బయటకు వచ్చిన ప్రతిసారి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్ను సరిగా ధరించి,సేఫ్టీ లాక్ బిగించి వాహనం నడపాలని తెలిపారు. మీ బంధువులు, స్నేహితులు లేదా పరిచయస్తులు ఎవరైనా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తే వారికి కూడా హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని తెలియజేయాలని కోరారు.ప్రాణ భద్రత కోసం ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, వన్టౌన్ ఎస్సైరమేష్ రాముని, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ లో
# 43 డివిజన్లలో వెంటనే రీ పోలింగ్ జరిపించాలి

- ఎన్నికల్లో అవకతవకలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- చర్యలు తీసుకోకుంటే ఈసీకి ఫిర్యాదు చేస్తాం
- రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇటీవల రామగుండంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అవినీతి ఆరోపణలకు పాల్పడి 43 డివిజన్ లలో బి ఆర్ఎస్ నాయకులను బెదిరించి కాంగ్రెస్ నాయకులను గెలిపించుకున్నాడని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు రామగుండం కార్పొరేషన్ ఎన్నికలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 43 డివిజన్ లలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు యదేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, స్ట్రాంగ్ రూమ్ వద్ద కరెంటు కరెంటు తీసివేసిన సమయంలో ఓట్ల మార్పిడికి పాల్పడ్డారని ఆరోపించారు. బ్యాలెట్స్ బాక్స్ ఓపెన్ చేస్తే దాదాపు ఓట్లు అన్ని ఓట్లు కాంగ్రెస్కే పడ్డాయని, కానీ



డివిజన్లో వారీగా ప్రజలు తాము బి ఆర్ఎస్ కే ఓటు వేశామని తెలిపారని, దీన్నిబట్టి ఎమ్మెల్యే తన పదవీ బలంతో బ్యాలెట్ బాక్స్ లు తారుమారు చేశారని, తమకు ఈ విషయమై అనుమానం ఉందని, ఈ విషయంపై అధికార పార్టీకి తొత్తులుగా పనిచేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోకపోతే త్వరలోనే రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. 43 డివిజన్ లలో రీ పోలింగ్ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- శాసనసభ్యులు విజయ రమణారావు.

సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 24, అక్షరం న్యూస్

సుల్తానాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రోజు

పట్టణ మున్సిపల్ తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని అన్నారు.గత పాలకులు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ

రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో ప్రతినెల 357 856 క్వింటాల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో హామీ ఇచ్చిన ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తామని అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తూ ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని దానికి నిదర్శనమే గ్రామాలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి 70% సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం అందించారని పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ లో 80% కాంగ్రెస్ అభ్యర్థులే విజయకేతనం ఎగురవేశారనీ వివరించారు .సుల్తానాబాద్ మున్సిపల్ లో



21 కోట్లతో సి.సి రోడ్ల నిర్మాణం త్వరలోనే చేపడతామని ప్రజలందరూ కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తాసిల్దార్ బషీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, మరియు పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు,మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు

మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 24 /అక్షరం న్యూస్

10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు డీజీపీ మహేష్ భగవత్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ, విద్య, వైద్య, పోలీస్, మున్సిపల్, విద్యుత్, రవాణా శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో 163 దీమీూా సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. టీజీఎస్ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాల సురక్షిత రవాణా కోసం తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నపత్రాలు తెరిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలీసులతో సమన్వయం చేసుకొని భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, త్రాగునీరు, శౌచాలయాలు, వెలుతురు, ఫర్నిచర్ సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉండాలని, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో 23 కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5,372 మంది, వొకేషనల్ 888 మంది, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5,227 మంది, వొకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. 10వ తరగతి పరీక్షల కోసం 48 కేంద్రాలు ఏర్పాటు చేయగా, 9,703 మంది రెగ్యులర్ విద్యార్థులు, 45 మంది ఒకసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని వెల్లడించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.





## నేడు ఎన్టిపిసి రామగుండం సందర్శించనున్న ఆర్ ఇ డి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరినాథం సింహ బుధవారం రామగుండం ఎన్టిపిసి సందర్శిస్తున్నారు. తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లోని క్యాంటీన్ ఆయన ప్రారంభిస్తారు. అనంతరం తెలంగాణ రామగుండం సూపర్ థర్మల్ స్టేషన్లోని రెండు యూనిట్లను సందర్శిస్తారు. అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహిస్తారు. ఈనెల పదవి విరమణ పొందుతున్న హరినాథంకు రామగుండం ఎన్టిపిసి అధికారులు సన్మానం ఏర్పాటు చేస్తున్నారు. ఆయన పదవీ విరమణ పొందిన అనంతరం రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కు సమంతకు ఆర్ఏడి పదోన్నతి లభించే అవకాశం ఉంది. రెండు రోజులపాటు అయిన పర్యటన కొనసాగుతుంది. ఇందుకోసం రామగుండం పలు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మాదారంలో " మల్లారెడ్డి" ఉచిత వైద్య శిబిరం




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఫిబ్రవరి 24 : పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని సర్పంచ్ అరూరి సరిత అన్నారు. మండలంలోని మాదారం గ్రామంలో హైదరాబాద్ చెందిన మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. శిబిరంలో 123 మందికి ఉచిత వైద్య పరీ క్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ఎంపిక చేశారు. శస్త్ర చికిత్సలకు ఎంపికయిన వారిని ఈ నెల 25న ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించి హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లి అన్ని రకాల టెస్టులతో పాటు స్కానింగ్. శస్త్ర చికిత్సలు ఉచితంగా చేసి ఇంటికి పంపించనున్నారు. కార్యక్రమంలో డాక్టర్లు సంజయ్. గీతిక, అన్వర్. ఉప సర్పంచ్ బాల్నే శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శాడ కుమార్, ఉమ్మగోని రాజేష్, క్యాంపు ఇన్చార్జీ వెంకట్. వారు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మొక్కులు సమర్పించుకున్న ఎమ్మెల్యే



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 24, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం లోనినారాయణపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే విజయరమణారావు మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం చేసిన గౌడ కులస్తులకు అభినందనలు తెలుపుతూ ఎల్లమ్మ తల్లి అనుగ్రహం గౌడ కులస్థుల తో పాటు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరారు. త్వరలోనే గుడి ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మాజీ ఎం.పి.టి.సి మండల రమేష్, కొండల్ రావు, మాధవరావు, గౌడ కుల పెద్దలు బుర్ర బాణయ్య, బాలసాని శ్రీనివాస్, మూల హరీష్, బాలసాని సురేష్,మారేడుగొండ సధి,పడాల శంకర్, వెగోళపు మల్లికార్జున్, తాళ్లపల్లి రాజు, పొన్నం రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ రావు, ఎలిగేటి సధి,ఆకుల నగేష్, కల్లెపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్పిడితో పునరుజ్జీవం..

**• కాలేయానికి ట్రాన్స్‌ప్లాంటేషన్ భరోసా**

సాధారణంగా ఏదైనా ఒక శరీర భాగంలో కణాలు దెబ్బతింటే.. మళ్లీ అభివృద్ధి చేసుకోగల శక్తి ఆ అవయవాలకు ఉండదు. చర్మం తరువాత ఒక్క కాలేయానికి మాత్రమే ఆ సామర్థ్యం ఉంది. కాలేయంలో దాదాపు 70 శాతం దెబ్బతిన్నా.. తక్కిన భాగంతోనే తన విధులన్నిటినీ నిర్వహించగలుగుతుంది. అంతేకాదు, ఆ విధంగా దెబ్బతినడానికి కారణమైన అలవాట్లు, పరిస్థితులను మార్చుకోగలిగితే.. దెబ్బతిన్న భాగాన్ని కూడా తిరిగి ఆరోగ్యంగా మార్చుకునే శక్తి కాలేయానికి ఉంది. వ్యక్తి మరణించే వరకూ ఈ విధమైన పునరుత్పాదక శక్తి కలిగి ఉండటం కాలేయం గొప్పదనం.

కాలేయం మనిషికి మంచి మిత్రుడు. తనకు నష్టం కలిగిస్తున్న అలవాట్లు, వ్యాధులను గుర్తించి సరిచేసుకోవడానికి ఎంతో అవకాశం ఇస్తుంది. అయితే కాలేయ కణాలు మొత్తం దెబ్బతిన్నప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా చేజారిపోతుంది. కాలేయానికి ఉన్న ప్రత్యేక శక్తి కూడా పనికి రాకుండా పోతుంది. కాలేయం రకరకాల వ్యాధుల వల్ల దెబ్బతింటుంది. వ్యాధులు, మద్యపానం వంటి అలవాట్ల వల్ల దెబ్బతిన్నా.. తొలిదశలో యథావిధిగా పనిచేస్తుంది. కానీ, వ్యాధులను నిర్లక్ష్యం చేసినా, నష్టం కలిగించే అలవాట్లను కొనసాగించినా.. లివర్ ఒక్కసారిగా కుప్పకూలిపోతుంది.

## కాలేయానికి వచ్చే వ్యాధులు



విపరీతమైన, దీర్ఘకాలపు మద్యపానం (నాలుగైదేండ్ల కన్నా ఎక్కువ), హెపటైటిస్ బి, సి వైరస్ ఇన్‌ఫెక్షన్ల వల్ల ఎక్కువ మందికి కాలేయ వ్యాధులు వస్తున్నాయి. ఈ కారణాల వల్ల మొదట కామెర్ల వ్యాధి సోకుతుంది. వ్యాధిని గుర్తించి వెంటనే చికిత్స చేయించుకోని పక్షంలో అది కాస్తా ముదిరి కాలేయం పనితీరు తీవ్రంగా దెబ్బతింటుంది. వీటిలో హెపటైటిస్ ఎ, ఇ వైరస్‌ల వల్ల వచ్చే కామెర్లు చాలా ప్రమాదకరం. దీనిలో హఠాత్తుగా కామెర్ల వ్యాధి సోకి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. కలుషితమైన నీళ్లు, తిండి వల్ల ఈ తీవ్రమైన హెపటైటిస్ ఎ, ఇ వైరస్‌లు శరీరంలోకి చేరుతుంటాయి. చాలాకాలంపాటు మితిమీరి మద్యపానం చేయటం వల్ల కాలేయం తీవ్రంగా దెబ్బతింటుంది. లివర్ సిరోసిస్ వ్యాధి వస్తుంది. ఊబకాయం కూడా కాలేయ వ్యాధులకు కారణం అవుతున్నది. ఫ్యాట్ సిరోసిస్ లేదా నాన్ ఆల్కహాలిక్ స్టియటోనాష్ ఏర్పడుతుంది. ప్రస్తుతం కాలేయ సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు సగం మందిలో ఈ ఫ్యాట్ సిరోసిస్ వ్యాధే కనిపిస్తున్నది. ఫ్యాట్ సిరోసిస్ బి (చివరి), సి చైల్డ్ స్టేజ్‌లో కాలేయ కణాలు చాలా వరకు పనిచేయలేని స్థితికి చేరుకుంటాయి. పిల్లల్లో కనిపిస్తున్న కాలేయ వ్యాధులు చాలా వరకు పుట్టుకతో వస్తున్నవే. శరీర ధర్మక్రియలకు సంబంధించినవే! విల్సన్ డిసీజ్, బైల్ డకట్స్ లేకపోవటం, కణితుల లాంటి సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ రకమైన సమస్యలు ఉన్న పిల్లలకు భవిష్యత్తులో కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకుంటుంది.

వ్యాధులతో కాలేయం దెబ్బతినటం అత్యంత ప్రమాదకరమైన అనారోగ్య పరిస్థితిని సృష్టిస్తుంది. అయితే అది వ్యాధుల బారినపడకుండా జాగ్రత్త పడేందుకు అవకాశమూ ఉంది. కాలేయంలో తలత్తే సమస్యలను ముందుగానే గుర్తించగలిగితే శస్త్రచికిత్స అవసరం లేకుండా, కేవలం మందులతో వ్యాధిని నయం చేయవచ్చు. కానీ, నిర్లక్ష్యం చేస్తే మాత్రం ఊహించనంత వేగంగా పరిస్థితి చేజారే ప్రమాదం ఉంది. అయితే, కాలేయం అసాధారణ పని సామర్థ్యం కారణంగా వ్యాధులు సోకినా... లక్షణాలు వెల్లడి కావటానికి పది నుంచి ఇరవై సంవత్సరాల సమయం కూడా పడుతుంది. సుదీర్ఘమైన ఈ సమయంలో కాలేయ కణాలు క్రమంగా మృతి చెందుతూ ఉంటాయి. దీంతో లివర్ స్కార్ (మచ్చలు లేదా సిరోసిస్) ఏర్పడుతుంటుంది. ఈ స్కార్ పూర్తిగా కాలేయాన్ని కప్పేసినప్పుడు రోగ లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. అప్పటికే వ్యాధి ముదిరిపోతుంది.

కాలేయానికి తీవ్రమైన వ్యాధులు సోకాయని సూచించే లక్షణాలు ఇవి..

కళ్లు పచ్చగా మారతాయి.
విడువని దురదలు బాధపెడుతుంటాయి.
ఆకలి మందగిస్తుంది.
నీరసంగా ఉండి ఎప్పుడూ నిద్ర ముంచుకొస్తుంటుంది.
కడుపులో వికారంగా అనిపిస్తుంటుంది.
ఏకాగ్రత కుదరదు.
జ్ఞాపకశక్తి మందగిస్తుంది.
చివరికి కోమాలోకి జారిపోతారు.

కాలేయ క్యాన్సర్‌కు దారితీయగల ప్రమాదం ఉన్న (దీర్ఘకాల మద్యపానం, వైరస్ వ్యాధులు సోకినవారు, ఫ్యాటీలివర్ వ్యాధి ఉన్న వారు) ఈ లక్షణాలు పూర్తిగా బయటపడే దాకా వేచి ఉండకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. రక్తపరీక్ష, ఫైబ్రోస్కాన్ (ట్రాన్సియంట్ ఎలా స్టోగ్రఫీ) చేయించుకోవటం ద్వారా కాలేయ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించవచ్చు.



వ్యాధుల వల్ల కాలేయానికి జరిగిన నష్టాన్ని బట్టి దాని తీవ్రతను మూడు స్థాయిలుగా గుర్తిస్తారు. వీటిని ఎ, బి, సి 'చైల్డ్ పగ్ స్టేజెస్' అంటారు. 'ఎ' చైల్డ్ స్థాయిలోనే డాక్టర్ వద్దకు రాగలిగితే మందులతో, అలవాట్లలో మార్పులతో చికిత్స చేసి పూర్తి సాధారణ పరిస్థితిని పునరుద్ధరించవచ్చు.

మొదటి రెండు (ఎ, బి చైల్డ్ స్టేజెస్)స్థాయిల్లోనూ కాలేయం చాలా వరకు తిరిగి కోలుకోవడానికి అవకాశాలు ఉంటాయి. కాలేయం పరిస్థితి పూర్తిగా దిగజారిన దశతో పోలిస్తే ఈ మొదటి దశలో చికిత్సకు అయ్యే ఖర్చు కేవలం పది శాతాన్ని మించదని అంచనా. దురదృష్టవశాత్తు మనదేశంలో కాలేయ వ్యాధిగ్రస్తులలో అత్యధికులు 'బి' నుంచి 'సి' చైల్డ్ స్టేజీకి మారేక్రమంలో, 'సి' చివరి దశలో ఆస్పత్రులకు వస్తున్నారు.

కాలేయ క్యాన్సర్ అంటే ఇదివరకు 90 శాతం మందికి మరణమే అనే భావన ఉండేది. కానీ, ఇప్పుడు పరిస్థితి మారింది. ఇందుకు అవసరమైన అత్యాధునిక శస్త్ర చికిత్స, సర్జరీలతో క్యాన్సర్ కణితులను విజయవంతంగా తొలగించటం సాధ్యమవుతున్నది. క్యాన్సర్ కణితి 3-5 సెం.మీ. వరకూ ఉంటే ఆర్ఎఫ్ఏ, టీఏసీఈ లాంటి సర్జరీయేతర చికిత్స చేస్తారు. వీరిలో 90 శాతం మంది కోలుకుంటారు. అయితే వీరికి రెండు, మూడేండ్లలో మళ్లీ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల క్రమం తప్పకుండా డాక్టర్‌కు చూపించుకుంటూ ఉండాలి. అవసరమైనపుడు ఆ చికిత్సలను కొనసాగించి క్యాన్సర్ కణితులను అదుపుచేస్తారు. 'బి' నుంచి తరువాతి స్థాయికి మారుతున్న స్థితిలో వచ్చిన వారికి, 'సి' చైల్డ్ స్థాయి పూర్తిగా ముదరని దశలో వచ్చిన వారికి కాలేయ మార్పిడి చేసి రక్షించవచ్చు. ఇటువంటి కేసులలో కాలేయ మార్పిడి సర్జరీలు 95 శాతం దాకా విజయవంతం అవుతున్నాయి.

## కాలేయ మార్పిడి

ఇటీవలి సంవత్సరాలలో కాలేయ వ్యాధుల చికిత్స అత్యాధునికతను సంతరించుకుంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శక్తిమంతమైన మందులు, కచ్చితమైన శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ విజయవంతం అవుతుండటంతో కాలేయ వ్యాధుల నుంచి బయటపడగలం అన్న నమ్మకం కలిగిస్తున్నాయి.

వ్యాధుల వల్ల కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకున్నప్పుడు వ్యక్తి ప్రాణాలను కాపాడేందుకు కాలేయ మార్పిడి ఒక్కటే మార్గం అవుతున్నది. ఈ ప్రక్రియలో దెబ్బతిన్న కాలేయాన్ని తీసివేసి, దాని స్థానంలో ఆరోగ్యకరమైన ఇంకో కాలేయాన్ని అమర్చుతారు. దీనిలో దాత నుంచి మొత్తం కాలేయాన్ని గానీ, కొంత భాగాన్ని గానీ సేకరించి అమరుస్తారు. చాలా సందర్భాలలో అవయవదానానికి అంగీకరించిన వ్యక్తి మృతి చెందిన వెంటనే సేకరించిన కాలేయంతోనే కాలేయ మార్పిడి సర్జరీలు చేస్తుంటారు. కొన్ని సందర్భాలలో సజీవులైన వారు కూడా దాతలుగా ఉంటున్నారు.

రక్తం గ్రూపు కలిసిన కుటుంబ సభ్యులు, సమీప బంధువులు తమ ఆప్తులను రక్షించుకునేందుకు తమ కాలేయంలో నాలుగో వంతు భాగాన్ని దానం చేస్తున్నారు. ఈ విధంగా కాలేయంలో కొంత భాగాన్ని పంచుకున్నప్పటికీ దాతలు తక్కిన కాలేయ భాగంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలుగుతున్నారు. కోల్పోయిన భాగాన్ని పునర్నిర్మించుకోగల శక్తి ఉన్నందున కొద్ది వారాలలోనే దాత కాలేయం పూర్వ పరిమాణానికి పెరుగుతుంది. అంటే దాత తాను పంచుకున్న కాలేయ భాగాన్ని తిరిగి అభివృద్ధి చేసుకోగలుగుతారు. అదే సమయంలో స్వీకర్తలో కూడా కాలేయం పూర్తిస్థాయికి ఎదుగుతుంది. కాలేయానికి ఉన్న ఈ అద్భుతమైన సామర్థ్యం వల్ల ఏ వ్యక్తి అయినా కాలేయాన్ని దానం చేయటానికి వీలు కలుగుతున్నది. అయితే, ఆ వ్యక్తి రక్తం గ్రూప్, ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన తరువాత అది స్వీకర్తకు సరిపోతుందా, లేదా అని నిర్ధారిస్తారు. మద్యపానానికి, మత్తుమందుల (డ్రగ్స్)కు అలవాటు పడినా, సంక్రమణ వ్యాధులు (ఇన్‌ఫెక్షన్లు) సోకినా, గుండె-ఊపిరితిత్తులు-నాడీ సంబంధిత వ్యాధులు ఉన్నా.. అలాంటి వారు కాలేయం దానానికి పనికిరారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేనివాళ్లు, యాభై ఏండ్లలపు వయసున్న రక్త సంబంధీకులు ఎవరైనా కాలేయ దానం చేయవచ్చు. కాలేయ దాతలు దీర్ఘకాలంలో ఎలాంటి మందులు వాడాల్సిన అవసరం రాదు.

బంధువుల్లో దాతలు ఎవరూ ముందుకురాని పక్షంలో లేదా ఆరోగ్యపరంగా అర్హతలు లేనట్లయితే కాలేయ మార్పిడి అవసరమైన వారు 'జీవన్ దాన్' పథకం కింద పేరు నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. అంటే కాలేయ మార్పిడికి రెండు పద్ధతులు ఉన్నాయన్నమాట. మొదటిది, మరణించిన దాత (కెడావరిక్ డోనార్) దేహం నుంచి సేకరించిన దానిని అవసరమైన వారికి అమర్చటం. బ్రెయిన్ డెడ్ (మెదడు మాత్రం మరణించి) వెంటిలేటర్‌పై ఆధారపడిన వ్యక్తి శరీరంలోని ఇతర అవయవాలన్నీ జీవించే ఉంటాయి.

వెంటిలేటర్ తొలగిస్తే ప్రాణం పోతుంది. అటువంటి వ్యక్తి నుంచి కాలేయాన్ని తొలగించి కాలేయ మార్పిడి అవసరమై ఎదురుచూస్తున్న వ్యక్తికి అమరుస్తారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న 'జీవన్ దాన్' సంస్థలో పేరు నమోదు చేసుకుని తమవంతు వచ్చేంత వరకూ వేచి చూడాల్సి ఉంటుంది. ఇక రెండో పద్ధతి ఆరోగ్యకరమైన కాలేయం ఉన్న వ్యక్తి ఎవరైనా తన కాలేయంలోని కొంత (దాదాపు 25 శాతం) దానం చేయటం.

మార్పిడికి కాలేయం అందుబాటులోకి వచ్చిన వెంటనే వ్యాధిగ్రస్తుడిని ఆపరేషన్‌కు సిద్ధంచేస్తారు. బంధువు (లైవ్ డోనర్) నుంచి కాలేయం తీసుకుంటున్న పక్షంలో వేర్వేరు ఆపరేషన్ థియేటర్లలో ఒకేసారి ఇద్దరికీ సర్జరీ చేస్తారు. బ్రెయిన్ డెడ్ నుంచి కాలేయం సేకరిస్తున్నట్లయితే.. ఆ కాలేయం రాగానే శస్త్రచికిత్స మొదలుపెడతారు. కాలేయ మార్పిడి ఆపరేషన్ పూర్తికావడానికి నాలుగు నుంచి పద్నాలుగు గంటల వరకూ సమయం పడుతుంది. డాక్టర్ల బృందం ఒకటి వ్యాధిగ్రస్తుడి శరీరం నుంచి పనిచేయని కాలేయాన్ని తొలగిస్తుంటే, మరో వైద్యుల బృందం మంచి కాలేయాన్ని మార్పిడికి సిద్ధం చేస్తుంటుంది. ఇవి పూర్తికాగానే ఆరోగ్యవంతమైన కాలేయాన్ని రోగికి అమర్చే సర్జరీ జరుగుతుంది. ఆరోగ్యవంతమైన కాలేయాన్ని అమర్చి రక్తనాళాలు, బైల్ డకట్స్ కలిపిన వెంటనే లివర్‌లోకి రక్త ప్రవాహం మొదలవుతుంది. ఈ విధంగా అమర్చిన కాలేయాన్ని రిజెక్షన్ (కొత్తగా అమర్చిన అవయవాన్ని శరీరం తిరస్కరించి రోగనిరోధక వ్యవస్థ.. దానిపైన దాడిచేయటం) నుంచి కాపాడి, కాలేయం శరీరంలో సర్దుకుపోయేలా ఇంజెక్షన్లు, ఇతర మందులు ఇస్తారు. రక్తస్రావం, సంక్రమణ వ్యాధుల నుంచి కాపాడతారు. అదే సమయంలో మార్చిన కాలేయాన్ని కాపాడుకుంటూ అది సరిగ్గా పనిచేసేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రోగికి, వారి కుటుంబానికి తెలియజేస్తారు. కాలేయ మార్పిడి శస్త్రచికిత్స నుంచి పూర్తిగా కోలుకున్న రోగికి కొన్ని వారాలు విశ్రాంతి అవసరం ఉంటుంది. ఆ తర్వాత వైద్యులు సూచించిన జాగ్రత్తలు తీసుకుంటూ సాధారణ జీవితం గడపొచ్చు.

డాక్టర్ ధర్మేష్ కపూర్ సీనియర్ హెపటాలజిస్ట్,
లివర్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్ యశోద హాస్పిటల్స్
సికింద్రాబాద్



## తల ఆకారం మారుతుందా?



మా మనుమడికి రెండేండ్లు. పుట్టిన తర్వాత వాడి తలమీద ఒక బొడిపెలాగా పెద్దగా వాపు వచ్చింది. అది మెల్లగా తగ్గిపోతుందని డాక్టర్లన్నారు. వాళ్లు చెప్పినట్టుగానే కొన్ని రోజుల తర్వాత అది చిన్నగా అయిపోయింది. ఇప్పుడు తల ఆకారం మారిపోతున్నది. తల ఒకవైపు లోపలికి ఒత్తుకుపోయినట్టుగా మారిపోయింది. అబ్బాయి ఒకవైపే ఎక్కువగా చూడటానికి ప్రయత్నిస్తున్నాడు. అదే వైపున తల లోపలికి సొట్ట పోయింది. తల నుదురువైపు ముందుకు వచ్చినట్టుగా ఉంది. ఇలా తల ఆకారం మారడం వల్ల మెదడుపై ప్రభావం ఉంటుందా? మెదడుకు మున్ముందు ఏవైనా ఇబ్బందులు ఉంటాయా? ఈ సమస్యకు పరిష్కారం ఉందా?

ప్రసవ సమయంలో శిశువు తలకు గాయం అయినప్పుడు శిశువు తలలో చర్మం కింద, తల ఎముకల మధ్య రక్తస్రావం జరిగినప్పుడు అది గడ్డకడుతుంది. అది మెల్లగా కరిగిపోతుంది. ఎత్తుగా బొడిపెలా ఉన్న ఆకారం పోతుంది. పిల్లల తల మెత్తగా ఉంటుంది. ఒకవైపే తిప్పి పడుకుంటే లోపలికి ఒత్తుకుపోతుంది. ఆ ఒత్తిడి ఎక్కువ సమయం ఉండటం వల్ల తల సొట్టపడ్డట్టుగా మారిపోతుంది. వేరే కారణాల వల్ల కూడా తల లోపలికి సొట్టపడుతుంది. తలలో ట్యూమర్ తయారు కావడం, తలలో ఎముకల అమరిక, ఇతర కారణాల వల్ల తల అసాధారణమైన ఆకారంలోకి మారిపోవచ్చు. ఇలాంటి సమస్య ఉన్నప్పుడు మెడ కదలికలు ఎలా ఉన్నాయో పరిశీలించాలి. మెడ రెండు వైపులకు సరిగా తిప్పగలుగుతున్నాడా? లేదా? గుర్తించాలి. రెండు వైపులకు సమంగా తిప్పలేకపోతే డాక్టర్లకు చూపించాలి. పిల్లలు మెడను రెండు వైపులకు సమంగా తిప్పగలిగితే ఇంకో వైపునకు తలతిప్పి పడుకోబెట్టాలి. కొన్ని వారాలు, నెలల్లో తల ఆకారం మంచిగా మారుతుంది. ఆరు నెలల వరకు ఇలా ప్రయత్నించాలి. కొంతమంది పిల్లల తల వెనుక భాగం బాగా అణిగిపోయినట్లు ఉంటుంది. ఇలాంటి వాళ్లను పొట్టమీద పడుకోబెట్టాలి. తల సాధారణ రూపంలోకి మారకపోతే, ఒత్తుకుపోయినట్టు ఉంటే పొజిషనల్ థెరపీ చేస్తాం.

తల నిర్మాణంలో ఉండే ఎముకలు ఒకదానికొకటి అతుక్కుపోతే తల ఆకారం అసాధారణంగా ఉంటుంది. తల్లి గర్భంలో తల ఎముకలు ఏర్పడేటప్పుడు అతుక్కుపోతే.. పెరిగేటప్పుడు తల త్రికోణాకారంలో లేదా వేరే రూపంలో ఉంటుంది. ఈ సమస్య ఉన్నప్పుడు ఎదుగుదల సమస్యలే కాకుండా కంటి చూపు సమస్య కూడా ఉంటుంది. ఈ పిల్లలకు సీటీ స్కాన్, ఇతర పరీక్షలు చేసి, రకరకాల చికిత్సలు చేయాల్సి ఉంటుంది. ఈ సమస్యకు ఎంత త్వరగా చికిత్స చేస్తే అంత మంచిది. మెదడు మొదటి రెండు సంవత్సరాల్లో ఎనభై శాతం ఎదుగుతుంది. ఈ కాలంలో కష్టాలుంటే మెదడు ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం ఉంటుంది. తలలో ఎముకలు అతుక్కుపోయి ఉంటే ఆ పిల్లల కళ్లు బయటికి వచ్చినట్టుగా కనిపిస్తాయి. రాత్రి పడుకోరు. తరచూ ఏడుస్తారు. ఆహారం సరిగా తినరు. ఎదుగుదల సరిగా ఉండదు. ఈ సమస్యను త్వరగా గుర్తిస్తే ఎండోస్కోపిక్ ద్వారా ఎముకలను విడగొట్టొచ్చు. ఆరు నెలల నుంచి రెండేళ్ల మధ్య ఆలస్యంగా గుర్తిస్తే... బ్రెయిన్ మీద ఒత్తిడి తగ్గించడానికి, తల సాధారణ ఆకారంలోకి తేవడానికి మేజర్ సర్జరీ అవసరం పడుతుంది. ప్లాస్టిక్ సర్జన్, న్యూరో సర్జన్ కలిసి ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారు. ఈ సమస్యను త్వరగా గుర్తిస్తే సరైన చికిత్సకు అవకాశం ఉంటుంది.

## బరువెక్కువా.. భద్రం!



ఊబకాయం.. అనేక అనర్థాలకు దారి తీస్తుంది. అధిక బరువుతో బాధపడేవారు ఫ్లూ, న్యుమోనియా వంటి వ్యాధులకు గురై మరణించే అవకాశం 70 శాతం అధికంగా ఉంటుందట. ది లాన్సెట్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ఈ విషయాన్ని బయటపెట్టింది. యూకే, ఫిన్లాండ్ పరిశోధకులు తాజాగా ఓ అధ్యయనం నిర్వహించారు. యూకే బయోబ్యాంక్, ఫిన్నిష్ ట్విన్ కోహోర్ట్ నుంచి 5,40,000 మందికి చెందిన హెల్త్ డేటాను విశ్లేషించారు. ఈ సందర్భంగా అధిక బరువుతో ఉన్నవారు ఆసుపత్రిలో చేరడానికి, అంటు వ్యాధులతో మరణించడానికి 70 శాతం అధిక అవకాశం ఉన్నట్లు గుర్తించారు. ఇక అత్యంత తీవ్రమైన ఊబకాయం ఉన్నవారు.. మూడురెట్లు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.

2023లో అంటువ్యాధుల వల్ల మరణించిన 54 లక్షల మందిలో 10.8 శాతం (6 లక్షల) మంది.. ఊబకాయ బాధితులేనట! బరువును నియంత్రణలో ఉంచుకోలేని వ్యక్తులు తీవ్ర అనారోగ్యానికి గురికావడం, విస్తృతశ్రేణి అంటు వ్యాధుల వల్ల చనిపోయే అవకాశం గణనీయంగా ఉన్నదని పరిశోధకులు వెల్లడిస్తున్నారు. ఇక ఊబకాయ బాధితులకు టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులు రావడానికి కూడా ఆస్కారం ఎక్కువే! ఇవే కాకుండా, వివిధ రకాల క్యాన్సర్లు సోకడానికీ స్థూలకాయమే కారణమని పలు నివేదికలు స్పష్టం చేశాయి. ఊబకాయం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడమే కాకుండా, ఊపిరితిత్తుల సామర్థ్యంపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. దీనివల్ల ఇన్ఫెక్షన్లు సోకినప్పుడు పరిస్థితి త్వరగా విషమించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, ఊబకాయం వల్ల శరీరంలో క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్ అధికంగా ఉంటుంది. ఇది వైరస్‌లతో పోరాడే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు వల్ల ఊపిరితిత్తుల మీద ఒత్తిడి పెరిగి, గాలి పీల్చుకోవడం కూడా కష్టమవుతుంది. ఇది న్యుమోనియా వంటి స్థితిలో మరింత ప్రమాదకరంగా పరిణమిస్తుంది. కాబట్టి, ఊబకాయ బాధితులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని పరిశోధకులు సూచిస్తున్నారు. ఫ్లూ టీకాలను సకాలంలో తీసుకోవడం వల్ల ప్రమాద తీవ్రతను తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవాలనీ, బరువు తగ్గడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అంటున్నారు. మొత్తంగా శరీరంతోపాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచిస్తున్నారు.

# కేరళ స్టోరీ మూవీపై హైకోర్టు విచారణ

**ముందుగా కోర్టులో చిత్ర ప్రదర్శనకు ఆదేశం**




'ది కేరళ స్టోరీ 2' విడుదలకు ముందు కోర్టులో ప్రదర్శించాలని కేరళ హైకోర్టు పేర్కొంది. ఈ సినిమాలో కేరళను తప్పుగా చూపించారని ఆరోపణలు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయనే రాష్ట్ర ప్రజల ఆందోళనలను విస్మరించలేమని కోర్టు పేర్కొంది. ఈ సినిమా సెన్సార్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం కేరళ హైకోర్టులో విచారణ జరిగింది. కోర్టులు సాధారణంగా సినిమాలకు సంబంధించి భావవ్యక్తీకరణ స్వేచ్ఛ విషయంలో జోక్యం చేసుకోదు. కానీ.. ఈ సినిమా టైటిల్‌లో కేరళ రాష్ట్రం పేరు ఉపయోగించారని ఈ నేపథ్యంలో దీనిపై విచారణకు అంగీకరించినట్లు పేర్కొంది. ఫిబ్రవరి 25న 'ది కేరళ స్టోరీ 2'ను కోర్టులో ప్రదర్శించాలని ఆ తర్వాతే దీని సెన్సార్ విషయంలో నిర్ణయం తీసుకోగలమని తెలిపింది. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఇటీవల 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా రూపొందింది 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్'. టీజర్, ట్రైలర్లు విడుదలయ్యాక ఈ మూవీ కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై తాజాగా.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీనిపై స్పందించారు. ఈ సినిమాపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. దీన్ని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 27న ఈ చిత్రం విడుదల కానుంది.

# డేవిడ్ మిల్లర్ తో రీల్

**ఇన్‌ఫ్లూయర్స్‌పై విమర్శల దాడి**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 సూపర్ 8 తొలి మ్యాచ్‌లో భారత జట్టు దారుణ ఓటమిని అభిమానులను జీర్ణించుకోలేకపోతున్నారు. సెమీస్ అవకాశాల్ని సంక్లిష్టం చేసిన పరాజయంపై మండిపడుతున్న ఫ్యాన్స్.. ఓ ఇన్‌ఫ్లూయెన్సర్‌ను బెదిరింపులకు గురి చేశారు. ఇంతకూ ఆమెను ఎందుకు టార్గెట్ చేశారో తెలుసా.. అహ్మదాబాద్‌లో టీమిండియా ఓటమిలో కీలకమైన డేవిడ్ మిల్లర్ తో రీల్ చేసింది తను. ఇంకేముంది.. కొందరు అమెను ట్రోల్ చేస్తూ.. బెదిరింపులకు దిగారు. అత్యాచారం చేస్తామని, బొండంలా ఉన్నావని.. ఇలా బాడీషేమింగ్‌తో బాధ పెట్టారు. ఇవన్నీ భరించలేక తను ఈ రీల్‌ను తొలగించింది. అహ్మదాబాద్‌లో ఫిబ్రవరి 21న భారత్, దక్షిణాఫ్రికా తలపడగా.. ఆల్‌రౌండ్ షోతో సఫారీ టీమ్ 76 పరుగుల తేడాతో గెలుపొందింది. సమిష్టి వైఫల్యంతో ఓడిన టీమిండియా అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది.

అసలే ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్‌కు ప్రొటీస్ హిట్టర్ డేవిడ్ మిల్లర్‌తో ఇన్‌ఫ్లూయెన్సర్, ఆర్జే ప్రిన్సీ పారీక్ (ఖీఏ ఖసతినిఞా ఖజీసతీఠ) చేసిన రీల్ కనిపించింది. క్యాచ్ అనంతరం మిల్లర్‌తో మైదానంలో చేసిన రీల్‌ను సోషల్ మీడియలో పోస్ట్ చేసిన ప్రిన్సీ.. 'మిల్లర్ అద్భుతమైన బ్యాటర్ కదా.. మిల్లర్ మనమిద్దరం స్నేహితులం అనుకుంటున్నా' అని క్యాప్షన్ పెట్టింది. ఆ రీల్ చూసిన కొందరు ఆమెను ట్రోల్ చేశారు. బొద్దుగా ఉన్న ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ కామెంట్లు పెట్టారు. అత్యాచారం చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు మరికొందరు నెటిజన్లు. తనను లక్ష్యంగా చేసుకొని వస్తున్న ట్రోల్స్‌ను తట్టుకోలేక ఫేస్‌బుక్ నుంచి మిల్లర్ రీల్‌ను తొలగించింది. ఈ విషయాన్ని మంగళవారం ఇన్‌స్టా వేదికగా ఆమె వెల్లడించింది. గతంలో భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాతోనూ ప్రిన్సీ రీల్ చేసి వైరలైంది. 'డేవిడ్ మిల్లర్‌తో తీసిన రీల్ వీడియోను ఫేస్‌బుక్ నుంచి తొలగించాను. గ్రాఫిక్ ఫొటోలు, అత్యాచార బెదిరింపులను.. బాడీషేమింగ్ కామెంట్లను భరించకలేక ఈ నిర్ణయం తీసుకున్నా. ప్రస్తుతం నన్ను నేను కోల్పోయినట్టుఅనిపించింది' అని బాధతో కూడిన మెసేజ్ పెట్టింది ప్రిన్సీ. మిల్లర్‌తో రీల్ చేసిందని ప్రిన్సీని టా÷–గ్గ÷ట్ చేయడం భావ్యం కాదంటున్నారు పలువురు. 'ఆటగాళ్లకే కాదు అభిమానులకూ క్రీడా స్ఫూర్తి ఉండాల'ని కామెంట్లు పెడుతున్నారు కొందరు. ఇండియా మ్యాచ్ అనంతరం మిల్లర్‌తో ప్రిన్సీ చేసిన రీల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఇంకా ఉంది.

# వారణాసి కోసం జార్జియాకు మహేశ్ బాబు



సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. కథను కె.వి. విజయేంద్ర ప్రసాద్, ఎస్.ఎస్. కాంచి అందిస్తుండగా, మాటలను దేవ కట్టా రచిస్తున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. సినిమాలో మహేశ్ బాబు ద్విపాత్రాభినయం చేయనున్నారని సమాచారం. 'రుద్ర'గా శక్తివంతమైన యోధుడిగా, అలాగే పౌరాణిక ఎపిసోడ్‌లో 'రాముడు'గా దర్శనమివ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకినీ' పాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల పరిచయంతోనే సినిమాపై అంచనాలు గరిష్ట స్థాయికి చేరాయి. హైదరాబాద్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసిన యూనిట్, తదుపరి షెడ్యూల్ కోసం జార్జియాకు వెళుతున్నారు . ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే అడ్వెంచర్ ఎపిసోడ్‌లను విదేశీ లొకేషన్లలో తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. అయితే జార్జియాకి వెళుతున్న మహేష్ బాబుకి భార్య నమ్రత, కూతురు సితార సెండాఫ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఇదిలా ఉంటే గ్రాండ్ యాక్షన్ బ్లాక్స్, భారీ సెట్స్ ఈ షెడ్యూల్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ చిత్రీకరణ ఇప్పటికే పూర్తయిందని రాజమౌళి వెల్లడించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇది పూర్తిస్థాయి సైన్స్ ఫిక్షన్ సినిమా కాదని, ఫాంటసీ మైథలాజికల్ జానర్‌కే చెందినదని రాజమౌళి తెలిపారు. పురాణాల నేపథ్యాన్ని ఆధునిక యాక్షన్ అడ్వెంచర్ శైలిలో మేళవిస్తూ భిన్న కాలప్రవాహాలను కలిపే కథగా 'వారణాసి' రూపుదిద్దుకుంటోందని చెప్పారు. 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా మూవీ విడుదల కానుంది.

# లక్నో సూపర్ జెయింట్స్ కొత్త లోగో..జెర్సీ విడుదల




న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 :ఐపీఎల్‌లో ప్రతిసారి గట్టి పోటీనిచ్చే లక్నో సూపర్ జెయింట్స్ వచ్చే సీజన్‌కు పక్కాగా సిద్ధమవుతోంది. ఇప్పటికే కోచింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకున్న లక్నో.. ఇకపై కొత్త లోగోతో మైదానంలోకి దిగనుంది. లావెండర్ రంగులో లక్నో పట్టణం చరిత్రను ప్రతిబింబించేలా గరుగ్మంతుడు, కిరీటం, ఏనుగు బొమ్మతో రూపొందించిన లోగో ప్రత్యేక ఆకర్షణగా మారింది. లక్నో ఫ్రాంచైజీ కొత్త లోగో ఉత్తరప్రదేశ్.. లక్నో పట్టణ విశిష్టతను, స్ఫూర్తిగాథను చాటేలా సరికొత్తగా.. అభిమానులకు అమితంగా నచ్చేలా రూపొందించారు. తాజా లోగోలో శక్తివంతమైన గరుడు, కిరీటం, ఏనుగు బొమ్మలు ఉన్నాయి. గరుడ (గరుత్మంతుడు) చిహ్నం ధైర్యానికి ప్రతీక. సవాళ్లను స్వీకరించడం.. వెనక్కి తిరిగి చూడకపోవడం, ఉన్నత శిఖరాలకు చేరడాన్ని సూచిస్తుంది. లక్నో జట్టు అనుసరించే భయమన్నది ఎరుగని క్రికెట్‌ను, సమిష్టిగా ఆడితే అసాధ్యమైన లక్ష్యమంటూ ఉండదని చాటుతుంది. కిరీటం విషయానికొస్తే దర్పం, బాధ్యతకు ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి లక్షలాదిమంది ఆశల్ని లక్నో జట్టు మోస్తుంది. లక్నో జెర్సీ ధరించడం ఎంతో గర్వకారణం. ప్రతిరోజు ఈ గౌరవాన్ని పొందాలని కిరీటం సూచిస్తుంది. కొత్త లోగుకు ఏనుగు బొమ్మ గుండెతో సమానం. బలం, తెలివి, ఓపిక, ఐక్యత.. ఈ లక్షణాలకు ప్రతిరూపమే ఏనుగు. ఫలితంతో సంబంధం లేకుండా సీజన్ సీజన్‌కు అభిమానుల నుంచి లభిస్తున్న నిరంతర మద్దతు, వారు చూపించే కృతజ్ఞతా భావానికి బొమ్మ ప్రతీక. క్లుప్తంగా చెప్పాలంటే లక్నో వీధులకు సబంధించిన లోగో ఇది. ఇంట్లో ఉండి క్రికెట్ మ్యాచ్‌లు చూసే కుటుంబాలు, ఏదో ఒకరోజు లక్నో జెర్సీ వేసుకోవాలని ఆశపడే యువతకు ఇది ప్రతిబింబం. కొత్త లోగో.. ఈ ప్రాంత చరిత్ర, గౌరవం, ఐకత్య సందేశాన్ని చాటుతుంది. ర్‌పీఎస్‌జీ గ్రూప్ ఛైర్మన్, లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా తమ కొత్త లోగోపై ఏమన్నారంటే.. 'ఈ కొత్త లోగో మా ఫ్రాంచైజీ భావోద్వేగానికి సంబంధించినది. మొదటి రోజు నుంచి ఉత్తరప్రదేశ్, లక్నో ప్రజలు లక్నో సూపర్ జెయింట్స్‌కు తమ హృదయాల్లో స్థానమిచ్చారు. అభిమానుల నమ్మకం, ప్రేమకు కృతజ్ఞతగా ఈ సింబల్‌ను రూపొందించాం. ఉన్నత స్థానానికి చేరాలనే మా కలకు గరుడ ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి గర్వపడే ప్రదర్శన చేయాలని కిరీటం సూచిస్తుంది. లక్నో ప్రాంత వైవిధ్యం, ద్రుఢత్వానికి ఏనుగు సంకేతం. ఈ లోగోను మార్పుకోసమే తీసుకురాలేదు. ఇదొక ప్రామిస్. లక్నో సిటీని, ఇక్కడి మూలాలను మేము ఎంతగా గౌరవిస్తామో ఈ లోగో చెప్పకనే చెబుతుంది. ప్రతి పరుగు, వికెట్, మైదానంలోని ప్రతి క్షణం.. అభిమానుల ఎమోషన్స్‌ను చూపిస్తాయి. ఈ కొత్త లోగో ఇకపై లక్నో జట్టు జెర్సీపై, కిట్లపై, డిజిటల్ ఎ÷–లాట్‌ఫామ్స్‌లోనూ కనిపించనుంది. మా ఫ్రాంచైజీ అధికారిక ప్రచార సంస్థలు.. కొత్త లోగోతో కొనసాగుతాయి' అని సంజీవ్ వెల్లడించారు.

# తుది జట్టులోకి అక్షర్!.. కుటుంబ కారణాలతో ఇంటికి రింకూ




చెన్నై: టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నది. దక్షిణాఫ్రికా చేతిలో భారీ ఓటమి తర్వాత సెమీఫైనల్ బెర్తు అవకాశాలను కఠినంగా మారడంతో మిగిలిన రెండు మ్యాచ్‌లు టీమ్‌ఇండియాకు కీలకంగా మారాయి. జింబాబ్వేతో పోరు కోసం మంగళవారం భారత క్రికెటర్లు నెట్స్‌లో చెమటోడ్చారు.

సఫారీలతో పోరులో తుది జట్టు కూర్పుపై తీవ్ర విమర్శలు రావడంతో మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలకు దిగింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో వైస్ కెప్టెన్ అక్షర్‌పటేల్ దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తున్నది. నెట్ సెషన్‌లో చాలాసేపు బౌలింగ్ చేయడం దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నది. మరోవైపు కుటుంబ కారణాల రీత్యా రింకూసింగ్ ఉన్నఫళంగా ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. తన తండ్రి కాన్‌చంద్‌సింగ్ ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో దవాఖానలో చేర్పించినట్లు జట్టు వర్గాలు పేర్కొన్నాయి. దీంతో జింబాబ్వే పోరుకు రింకూ అందుబాటులో ఉండేది అనుమానంగా మారింది. రింకూ స్థానంలో శాంసన్‌ను తీసుకుంటారా లేక కుల్దీప్‌యాదవ్‌కు బెర్తు దక్కుతుందా అన్నది తేలాల్సి ఉంది.

# బాలయ్య, పూరి కాంబినేషన్

**మూవీ చేస్తున్నారంటూ టాలీవుడ్ టాక్**



టాలీవుడ్‌లో మాస్ ఇమేజ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన నందమూరి బాలకృష్ణ, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తో మరోసారి చేతులు కలపబోతున్నారనే వార్తలు ఫిలిం నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుందన్న ప్రచారం ఆసక్తి రేకెత్తిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన పైసా వసూల్ బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాన్ని అందుకున్నప్పటికీ, బాలయ్యను స్టైలిష్ మరియు డిఫరెంట్ అవతార్‌లో చూపించడంలో పూరీ విజయం సాధించారు. ఆ సినిమాతో ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఏర్పడిందని అప్పట్లోనే ఇండస్ట్రీలో టాక్ వినిపించింది. ఇప్పుడు ఆ బాండింగ్ రెండో సినిమాకు దారితీస్తుందా? అన్నది చర్చనీయాంశమైంది.

ప్రస్తుతం పూరీ జగన్నాథ్ ఫామ్‌లో లేకపోయినా, ఆయన ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్, పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌పై బాలకృష్ణ నమ్మకం ఉంచినట్లు సమాచారం. సరైన కథతో వస్తే పూరీతో మరోసారి పని చేయడానికి బాలయ్య సిద్ధంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. అఖండ విజయంతో బాలకృష్ణ కెరీర్‌లో కొత్త ఊపు వచ్చింది. యంగ్ డైరెక్టర్లతో కలిసి తన ఇమేజ్‌కు తగ్గ కథలను ఎంచుకోవడం ఆయన విజయాలకు ప్రధాన కారణంగా మారింది. ఇటీవల కాలంలో కథ ఎంపికలో బాలయ్య చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడి పేరు కంటే కథలోని కొత్తదనం, పాత్ర బలానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని సమాచారం. ఇక పూరీ జగన్నాథ్ విషయానికి వస్తే, ఆయన ప్రస్తుతం విజయ్ సేతుపతితో ఓ కొత్త ప్రాజెక్ట్ తెరకెక్కిస్తున్నారు. చాలాకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న పూరీ, ఈ సినిమాతో మళ్లీ తన పూర్వ వైభవాన్ని చాటాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే బాలయ్య?పూరీ కాంబోకు మరింత బలాన్నిస్తుందని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి, బాలకృష్ణ–పూరీ జగన్నాథ్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తి పెంచుతున్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609